www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024 | Kadapa | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Khammam | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru | అన్నమయ్య

నేడు అంగళ్లులో చంద్రబాబు పర్యటన

● ముమ్మరంగా ఏర్పాట్లు ● ప్రజాగళం విజయవంతానికి టీడీపీ శ్రేణుల చర్యలు

కురబలకోట, మే 4 : టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు తంబళ్లపల్లె నియోజకవర్గం అంగళ్లలో ఆదివారం సాయంత్రం పర్యటించనున్నారు. ప్రజాగళంలో భాగంగా ఎన్నికల ప్రచారానికి వస్తున్నారు. అంగళ్ల సమీపంలోని మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలోని హెలిప్యాడ్‌కు సాయంత్రం 4 గంటలకు చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన అంగళ్ల బస్టాండ్ కూడలికి చేరుకుంటారు. అక్కడ జరిగే బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తారు. కాగా చంద్రబాబు పర్యటనకు టీడీపీ అభ్యర్థి జయచంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. డీఎస్పీ ప్రసాద్‌రెడ్డి, జయచంద్రారెడ్డి తదితరులు హెలిప్యాడ్ స్థలాన్ని పరిశీలించారు. కాగా గతేడాది ప్రాజెక్టుల సందర్శన యుద్ధభేరి కార్యక్రమానికి తంబళ్లపల్లె పర్యటనకు వచ్చినపుడు ఆయనపై వైసీపీ మూకలు దాడులకు పాల్పడ్డ విషయం తెలిసిందే. కాగా అక్కడే సభను నిర్వహించి సభలో ప్రసంగించనున్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు.

జిల్లా సాధనకు హామీ ఇప్పించిన నేనే స్థానికుడిని..

తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికై రాజంపేటకు వచ్చిన 30 రోజుల్లోనే టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు, జాతీయ టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ల చేత రాజంపేటను జిల్లా చేస్తామని వారి వద్ద హామీ ఇప్పించుకున్న నేను స్థానికుడినా... అనేక సంవత్సరాలుగా ఇక్కడే పుట్టి, పెరిగి ఈ ప్రాంతాన్ని జిల్లా కాకుండా చేసిన వారు స్థానికులా... అని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. తనను స్థానికేతరుడినని వారు అనడంలో అర్థం లేదన్నారు. తాను నెల కిందటే ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపికయ్యానని వచ్చిన వెంటనే ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు అనుగుణంగా జిల్లా కేంద్రం చేయాలని తమ అధినేతలను కోరడంతో వారు అంగీకరించి ఈ సభల్లో మీ ముందు ప్రకటించడం చాలా ఆనందంగా ఉందన్నారు. అన్నమయ్య ప్రాజెక్టును వెంటనే పునర్ నిర్మించి బాధితులందిరికీ న్యాయం చేస్తామన్నారు. ఎక్కడికో తీసుకెళ్లిన మెడికల్ కళాశాలను రాజంపేటలో ఏర్పాటు చేస్తామని తెలిపారు.

- ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం



బాలాజీనాయుడు: మా ప్రాంతంలో వైసీపీ నాయకుల దాష్టీకం వల్ల అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయింది. వారి నిర్వాకం వల్ల మాకు రావాల్సిన జిల్లా కేంద్రం రాకుండా పోయింది. ప్రాజెక్టు తెగిపోయినప్పుడు అనేక మంది చనిపోగా వారి కుటుంబీకులకు తగిన న్యాయం జరగలేదు. ప్రాజెక్టును ఇంత వరకు పునర్నిర్మించలేదు. వరదల్లో కొట్టుకుపోయిన బాధిత కుటుంబాలకు ఏ సహాయం చేయలేదు. రైతులకు సహకరించలేదు. ఆ ప్రాంతీయులకు ఒక్క ఇల్లు కూడా కట్టించలేదు. దీనిని మీరు ఎలా పరిష్కరిస్తారు..?

లోకేశ్ : మేము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మిస్తాం.. బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తాం.. రాజంపేటను ఖచ్చితంగా జిల్లా కేంద్రం చేసి తీరుతాం.. అన్నమయ్య ప్రాజెక్టు బాధితులందరికీ న్యాయం చేసి తీరుతాం. ఈ ప్రాంతాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం.. ఇందులో ఎటువంటి అపోహలకు తావులేదు. ఖచ్చితంగా జిల్లా చేసి తీరుతాం..



● నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తాం ● అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తాం..
● రాజకీయాల్లో రాణించాలంటే తన్నులు తినాలి.. పోరాడాలి
● అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మిస్తాం
● యువగళం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్

జిల్లాకు కొత్త పరిశ్రమలు తెస్తా











రాజంపేట, మే 4: అధికారంలోకి రాగానే జిల్లాకు కొత్త పరిశ్రమలు తెచ్చి నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. రాజంపేటలోని కూచివారిపల్లెలో శనివారం సాయంత్రం జరిగిన యువగళం సభలో యువకులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజకీయాల్లో రాణించాలంటే.. తన్నులు తినాల్సి వస్తుందని, అదే విధంగా ధైర్యంగా పోరాడాల్సి వస్తుందని, ఎంతో కష్టపడాల్సి వస్తుందని ఇవన్నీ ఎదుర్కొంటే ఖచ్చితంగా రాజకీయాల్లో రాణించవచ్చునని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులకు ఎంతో అన్యాయం జరిగిందన్నారు. ఉన్న పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోవడం, అనేక పరిశ్రమలు మూతపడటం, కొత్త పరిశ్రమలు రాకపోవడం వల్ల నిరుద్యోగులకు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వైసీపీ దౌర్జన్యాలు, కక్షసాధింపు చర్యల వల్ల కొత్త పరిశ్రమలు రావడం లేదన్నారు. యువత కోసం వారి భవిష్యత్తు కోసం జగన్ ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అనేక పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకువచ్చి లక్షలాది మందికి ఉద్యోగాలు కల్పించిందని తెలిపారు. జగన్ ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు ప్రాధాన్యతినిచ్చి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించకుండా అన్యాయం చేసిందన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే కొత్త పరిశ్రమలను తీసుకొచ్చి సుమారు 20 లక్షల ఉద్యోగాలను కల్పించి తీరుతామన్నారు. ఇది తమ ప్రభుత్వ ఉద్దేశ్యమన్నారు. సీబీఎన్ అంటే ఒక బ్రాండ్ అంబాసిడర్ అని.. ఆయన అభివృద్ధికి, సంక్షేమానికి ఒక పెద్ద దిక్సూచి లాంటివారన్నారు. టీడీపీ, జనసేన, బీజేపీ డబుల్ ఇంజన్ ప్రభుత్వం వంద రోజుల్లో వస్తుందని పేర్కొన్నారు. యువకులను ప్రధానంగా యువతులను రౌడీలు, గూండాలు, డ్రగ్స్ యూజర్లు అనేక ఇబ్బందులపాలు చేశారన్నారు. అందువల్లే రాష్ట్రంలో 31 వేల మంది మహిళలు జగన్ ప్రభుత్వంలో కానరాకుండాపోయారని, వారి జాడ ఇప్పటికీ తెలియలేదన్నారు. యువత ఆలోచనలను తాము తెలుసుకొని వారి అభిప్రాయాలకు అనుగుణంగా అభివృద్ధిని కొనసాగిస్తామన్నారు. రాజంపేటను జిల్లా కేంద్రం చేసి తీరుతామన్నారు. ఈ ప్రాంతంలో వైసీపీ ఇసుక దాష్టీకం వల్ల కొట్టుకుపోయిన అన్నమయ్య ప్రాజెక్టును పునర్ నిర్మిస్తామన్నారు. బాధితులకు అన్ని విధాలా న్యాయం చేస్తామన్నారు. మహిళా సాధికారత కొరకు అన్ని విధాలా పాటుపడతామన్నారు. రాజంపేటను అన్ని రకాలుగా దోపిడీ చేసిన వ్యక్తి ప్రస్తుత వైసీపీ అభ్యర్థి, జడ్పీ ఛైర్మన్ ఆకేపాటి అమర్‌నాథరెడ్డేనని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి రాజంపేట ఎంపీ అభ్యర్థిగా బీజేపీ పార్టీ తరపున పోటీ చేస్తున్నారని ఆయన ఎంపీగా గెలుపొందితే రాజంపేటలో కొత్త పరిశ్రమలు తీసుకొచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తారని తెలిపారు. ఆయన సీఎంగా ఉన్నప్పుడు ఎన్నో మంచి పనులు చేశారన్నారు. ఆయనను కమలం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. రాజంపేట టీడీపీ అభ్యర్థిగా ఎమ్మెల్యే స్థానానికి పోటీ చేస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. నారా లోకేశ్ యువగళం కార్యక్రమం.. ఎంతో ఉత్సాహంతో యువత ఉర్రూతలూగుతూ తమ ఆలోచనలను బహిరంగంగా అనేకమంది వ్యక్తపరిచారు. ప్రధానంగా యువకులు నిరుద్యోగం పైన, తమ భవిష్యత్తుపైన, ఉద్యోగాల కల్పనపైన, వారి రక్షణపైన, జగన్ చేసిన అరాచకాలపైన, భవిష్యత్తులో టీడీపీ అధికారంలోకి వస్తే చేసే అభివృద్ధి కార్యక్రమాలపైన అనేక ప్రశ్నలు నారా లోకేశ్‌పై సంధించారు. నారా లోకేశ్ ఎంతో ఓపికగా వారికి సమాధానాలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన అనేక కొత్త అంశాలను యువతకు బోధించారు.

కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు, నియోజకవర్గ నాయకుడు పోలి సుబ్బారెడ్డి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వేమన సతీశ్, తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బనరసయ్యనాయుడు, పట్టణ అధ్యక్షుడు సుబ్రమణ్యంనాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి చెన్నూరు సుధాకర్, పార్టీ మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వర్లునాయుడు, బాపనయ్యనాయుడు, లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, రాష్ట్ర కార్యదర్శి మహేశ్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ప్రసన్న : జగన్ అధికారంలోకి రాక ముందు ఎన్నికల వాగ్దానంలో భాగంగా నేను అధికారంలోకి వస్తే మహిళలను అన్ని రకాలుగా రక్షిస్తానని, గన్ కంటే ముందు జగనే వస్తాడని చెప్పాడు. మేము కాలేజీలకు వెళ్లి ఇంటికి రావాలంటే డ్రగ్స్, ఆల్కహాల్ వాడిన వాళ్లు వెంబడే వస్తున్నారు. దీనివల్ల మాకు చాలా ఇబ్బందిగా ఉంది.. మరి దిశా చట్టమెక్కడ..? గన్ ఎక్కడ.. జగన్ ఎక్కడా..? మీరు అధికారంలోకి వస్తే మీరు చేసేదేముంది..?

లోకేష్ : తల్లీ..! జగన్ ఒక తుస్సీగన్.. ఆ గన్ ఒత్తితే నీళ్లొస్తాయి తప్ప ఏమీ ఉండదు. ఇప్పటికే జగన్ హయాంలో 31 వేల మంది మహిళలు గల్లంతయ్యారు. వారి జాడ తెలియడం లేదు. దిశాచట్టాన్ని అమలు చేయలేదు. ఒక మహిళ హోంమంత్రిగా ఉన్నా ఉపయోగం లేకుండా పోయింది. గుంటూరు జిల్లాలో దళిత మహిళ రమ్య మరణిస్తే మొదటగా వెళ్లి పరామర్శించింది నేనే.. మొదటిసారి పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది కూడా ఆ విషయంలోనే.. నేడు ఎక్కడ చూసినా గంజాయి విచ్చలవిడిగా లభిస్తోంది. రౌడీషీటర్లు పెరిగిపోయారు.. బ్లేడ్ బ్యాచ్‌లు పెరిగిపోయాయి. మహిళలకు రక్షణ లేకుండా పోయింది. మేము అధికారంలోకి వచ్చిన నెలలోనే ఈ బ్లేడ్ బ్యాచ్‌లను, రౌడీ బ్యాచ్‌లను దేశంలోనే లేకుండాచేస్తాం. సీబీఎన్ ఒక బ్రాండ్ అంబాసిడర్.. ఆయన అధికారంలోకి రావడం వీరంతా పరారవ్వడం, మహిళలకు అన్ని రకాలా రక్షణ కల్పించడం జరుగుతుంది తల్లి..



రీతుశ్రీ : సూపర్ సిక్స్ పథకాలను తెలుగుదేశం మ్యానిఫెస్టోలో ప్రకటించారు కదా.. అందులో ఏ పథకం మీకు నచ్చింది.. సంవత్సరానికి ఉచితంగా మూడు సిలిండర్లు ఇస్తానన్నారు.. దీనిపై వైసీపీ అవి పెద్ద సిలిండర్లు కావు.. చిన్న సిలిండర్లు అని చెబుతున్నారు.. దానిపై మీ స్పందనేంటి..?

లోకేష్ : వైసీపీ వారు అపద్దాలను చాలా బాగా చెబుతారు.. ఏ సిలిండర్లు గురించి చెబుతున్నారో నాకైతే తెలియదు.. నాకు తెలిసింది అందరూ చూస్తే ఎర్ర సిలిండర్. ఆ సిలిండర్లను ప్రతి ఏడాది మూడు సిలిండర్లను ఉచితంగా ఇచ్చి తీరుతాం. నాకు నచ్చిన మంచి హామీ 20 లక్షల ఉద్యోగాలు. ఖచ్చితంగా నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు కల్పించి వారి కళ్లల్లో ఆనందం చూడటమే నాకు కావాల్సింది. పేద వారిని అన్ని రకాలుగా ఆదుకుని వారిని పేదరికం నుంచి బయటకు తీసుకురావడమే నా ప్రధాన లక్ష్యం.



పత్తిపాటి కుసుమకుమారి : నేను గత తెలుగుదేశం పార్టీ హయాంలో చిన్నతరహా పరిశ్రమ ఏర్పాటు చేసుకున్నాం. వైసీపీ ప్రభుత్వ హయాంలో మేము పెట్టుకున్న చిన్న తరహా పరిశ్రమను వైసీపీ వారు కక్షసాధింపు చర్యలు తీసుకోవడం వల్ల ఆ పరిశ్రమ మూతపడింది. దీనివల్ల ఏమీ చేయలేని పరిస్థితుల్లో నా భర్త మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు.. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే తీసుకునే చర్యలేమి..?

లోకేశ్ : రాష్ట్రంలో జగన్ కక్షసాధింపులకు అమర్‌రాజా లాంటి పరిశ్రమలే మూతపడ్డాయి. అనేక పరిశ్రమలు ఇతర ప్రాంతాలకు తరలిపోయాయి. కొత్త పరిశ్రమను పెట్టుకోవడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు. మనం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని రకాలా పరిశ్రమలను ఏర్పాటు చేసి తీరుతాం.. ఈ పరిశ్రమల ద్వారా నిరుద్యోగులందరికీ ఉద్యోగాలు కల్పించి తీరుతాం.. జగన్ వల్ల పరిశ్రమలన్నీ మూతపడి కొత్త పరిశ్రమలు రాక ఉన్న పరిశ్రమలు కూడా ఇతర ప్రాంతాలకు తరలిపోవడంతో 20 లక్షల మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకుండా పోయాయి. మీకు మన ప్రభుత్వ హయాంలో ఖచ్చితంగా న్యాయం చేస్తాం.





వేణు : జగన్‌మోహన్‌రెడ్డి తాను ఎప్పుడూ పేదల పక్షపాతిని, వారి కోసం అది చేస్తాం... అది చేశాను అని గొప్పలు చెప్పుకుంటూ పోతాను. టీడీపీ హయాంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్‌లను కూడా మూసి వేయించారు. మీరు అధికారంలోకి వస్తే అన్నా క్యాంటీన్‌లను తిరిగి ప్రారంభిస్తారా..?

లోకేష్ : జగన్ మోహన్‌రెడ్డి పదేపదే బటన్ నొక్కినా.. బటన్ నొక్కినా అంటాడు.. ఆయన నొక్కేది రెండు బటన్‌లు.. బులుగు బటన్ నొక్కితే ప్రజలకు పది పడుతుంది.. ఎర్ర బటన్ నొక్కితే ప్రజల నుంచి వెనక్కి వంద పోతుంది.. అంతా బిస్... అని పోతుంది. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచారు. ఆర్టీసీ చార్జీలు మూడుసార్లు పెంచారు. పెట్రోలు, డీజల్ అదనపు పన్నులు వేస్తున్నారు. చెత్తపన్నువేశారు.. క్వార్టర్ బాటిల్ రేటు పెంచారు. ఈ విధంగా అన్నీ పెంచి ప్రజలను సర్వనాశనం చేశారు. మనం వచ్చిన వెంటనే అన్నా క్యాంటన్‌లను తిరిగి ప్రారంభించి పూర్వవైభవం తీసుకొస్తాం.



ఇందు : గతంలో వైఎస్సార్ చనిపోతే మన బాబు పైనే ఆ నింద వేశారు.. వివేకానంద రెడ్డి చనిపోయినప్పుడూ చంద్రబాబుపైనే వేశారు.. కోడికత్తి శ్రీను సంఘటన కూడా చంద్రబాబుపైనే వేశారు..?

లోకేశ్ : నిజం గడప దాటేలోపల.. అపద్ధం ప్రపంచం చుట్టి వస్తుంది.. సొంత బాబాయిని చంపేసి ఆ నింద చంద్రబాబుపై వేశారు. ఆనాడు సాక్షి పత్రికలో ఒక ఫుల్‌పేజీలో నారా వారి రక్తచరిత్ర అని రాశారు. నిజం నిప్పులాంటిది తల్లి.. ఈరోజు నిజం వై.ఎస్.సునీత రూపంలో బయటపడింది. ఆమె అడుగడుగునా నిలదీసి ప్రశ్నిస్తోంది కదా.. అదేనిజం. నిజం అర్థమైంది కదా తల్లీ... ఏనాడూ చంద్రబాబునాయుడు హత్యా రాజకీయాలు చేయలేదు.. చంద్రబాబునాయుడు ఏనాడూ మతఘర్షణలో ప్రోత్సహించలేదు.. చంద్రబాబునాయుడు ఆలోచించేది నిత్యం పిల్లలను బాగా చదివించాలని, తెలుగువారు ప్రపంచంలో ఎక్కడున్నా వారు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకుంటారు. ఎన్టీఆర్ నుంచి చంద్రబాబు వరకు తెలుగుదేశం పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తాం తప్ప ఇలాంటి హత్యారాజకీయాలను ఏనాడూ చంద్రబాబు ప్రోత్సహించరు.

పకడ్బందీగా హోం ఓటింగ్

● జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్

రామాపురం, మే 4: జిల్లాలో హోం ఓటింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అభిషిక్త్ కిశోర్ అధికారులకు సూచించారు. శనివారం రామాపురం మండలం నల్లగుట్టపల్లెలో హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో విభిన్న ప్రతిభావంతులు, 85 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్లకు ఇంటి వద్దనే ఓటు వేసే హక్కును ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈ నేపథ్యంలో హోం ఓటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. హోం ఓటింగ్ విధులు నిర్వహించే సిబ్బంది ఈసీ నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ ఓటింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలని పలు సూచనలు జారీ చేశారు. అనంతరం కలెక్టర్ రామాపురం మండలం మేదరపల్లె చెక్‌పోస్టును ఆకస్మిక తనిఖీ చేసి అక్కడి రిజిస్టర్‌ను పరిశీలించారు. తనిఖీ సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు. ఓటర్లను ప్రలోభ పెట్టడానికి నగదు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకుని వెళుతున్నట్లు సమాచారం ఉంటే సంబంధిత అధికారులు లేదా పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. చెక్‌పోస్టుల వద్ద నిత్యం అప్రమత్తంగా ఉంటూ జాగ్రత్తగా విధులు నిర్వర్తించాలని కలెక్టర్ అక్కడి సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఆర్డీవో రంగస్వామి, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి వద్దే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

మదనపల్లె టౌన్, మే 4: మదనపల్లె మండలం చిప్పిలిలో 105 ఏళ్ల అప్పలగారి వెంకటరమణ తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం ప్రవేశపెట్టిన హోమ్ ఓటు విధానంలో శనివారం ప్రిసైడింగ్ అధికారి ఎంపీడీవో భానుప్రసాద్ ఆధ్వర్యంలో మండలంలోని 10 మంది వృద్ధులు, దివ్యాంగులు ఇంటి వద్దే ఓట్లు వేశారు. వీరిలో చిప్పిలి గ్రామానికి చెందిన వెంకటరమణ (105) బ్యాలెట్ పేపర్‌లో ఓటు వేసి బాక్సులో వేశారు. స్వాతంత్ర్యం వచ్చాక అన్ని సార్లు ఓటు వేసినట్లు వెంకటరమణ సంతోషం వ్యక్తం చేశారు.



చిప్పిలి గ్రామంలో ఇంట్లోనే ఓటు వేసిన 105 ఏళ్ల వెంకటరమణ

మోదీ పర్యటనపై ఎస్పీజీ బృందం అధ్యయనం

● బహిరంగ సభ ఏర్పాట్ల పరిశీలన

కలికిరి, మే 4: కలికిరిలో ఈనెల 8న ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా ఢిల్లీ నుంచి వచ్చిన స్పెషల్ ప్రొటెక్షన్ గ్రూపు (ఎస్పీజీ) హెలీప్యాడ్ ఏర్పాటు చేసే స్థలాలు, బహిరంగ సభా ప్రాంగణం, హెలీప్యాడ్ నుంచి రాకపోకలు, వాహనాల పార్కింగ్, సభలోకి ప్రవేశించడానికి వివిధ ద్వారాలు తదితర అంశాలపై సుదీర్ఘ అధ్యయనం చేసింది. ఎస్పీజీ ఎస్పీ అజయ్ సింగ్ బృందంతో జిల్లా ఎస్పీ కృష్ణా రావు, డీఎస్పీ మహబూబ్ బాషా, కలికిరి సీఐ మోహన్, ఏపీఎస్పీ ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్డీవో హరిప్రసాద్, తహసీల్దారు విజయకుమారి, ఆర్‌అండ్‌బీ ఇంజనీర్లతో పాటు బెంగళూరు సెంట్రల్ బీజేపీ ఎంపీ, మోదీ సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్ చర్చలు జరిపారు. ప్రధానితో పాటు టీడీపీ నేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌లు కూడా సభలో పాల్గొంటున్న విషయం తెలిసిందే. హెలీప్యాడ్ వద్ద డబుల్ బారికేడింగ్ ఏర్పాటు చేయాల్సిందిగా ఎస్పీజీ ఎస్పీ సూచించారు. అక్కడ వీవీఐపీ, వీఐపీ, జనరల్ వీఐపీలకు విడివిడిగా ప్రవేశ ద్వారాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. సైనిక్ స్కూల్‌కు ఈశాన్యం వైపున హెలీప్యాడ్‌లు ఏర్పాటు చేయడానికి ఎస్పీజీ అనుమతించింది. ఆదివారం నుంచి వీటి పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. హెలీప్యాడ్ నుంచి బహిరంగ సభకు వెళ్లే దారిని నిశితంగా పరిశీలించారు. అనంతరం బహిరంగ సభా ప్రాంగణంలో చేయాల్సిన ఏర్పాట్ల గురించి దాదాపు రెండు గంటలసేపు సమీక్షించారు. సభకు రావలసిన జనాలను ఎక్కడెక్కడ అనుమతించాలన్న దానిపై ఒక నిర్ణయానికి వచ్చారు. కనీసం లక్ష మందికి సరిపడా రూఫింగ్, కుర్చీలు వేయాలని అభిప్రాయపడ్డారు. తాగునీరు, వైద్య సదుపాయాలకు ప్రత్యేక ఏర్పాట్లుండాలని సూచించారు. ప్రొటోకాల్ మేరకు ప్రధాని కోసం అవసరమైన భద్రతా ఏర్పాట్లు, సదుపాయాల గురించి నిర్దిష్ట ప్రమాణాలను పాటించాలని చెప్పారు. కాగా ప్రధాని సభ భద్రతా నిర్వహణ కోసం పలు జిల్లాల నుంచి మూడు వేల మంది పోలీసులను తరలించనున్నారు.

ప్రతిష్ఠాత్మకంగా బహిరంగ సభ

ప్రధాని మోదీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు బీజేపీ కీలక నాయకులు శనివారం స్థానికంగా ఒక కల్యాణ మండపంలో ఆంతరంగిక సమావేశం నిర్వహించారు. ప్రధాని సభను కనీవినీ ఎరుగని రీతిలో నిర్వహించడం, రాజంపేట బీజేపీ ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం ఇప్పటి వరకూ పార్టీ పరంగా చేపట్టిన చర్యలు, టీడీపీ, జనసేనతో సమన్వయం చేసుకోవడంలో పురోగతి అనే మూడు అంశాలపై వీరు సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. ఈ సందర్భంగా తిరుపతికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నవీన్‌కుమార్ రెడ్డి, నెల్లూరు డీసీఎంఎస్ ఛైర్మన్ సుమంత్ రెడ్డి బీజేపీలో చేరారు. వీరిద్దరికీ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. సమావేశంలో ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి, బెంగళూరు సెంట్రల్ ఎంపీ, ప్రధాని సభ ఇన్‌చార్జి పి.సి.మోహన్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్, అఖిల భారత జాయింట్ ఆర్గనైజింగ్ కార్యదర్శి శివప్రకాష్, జిల్లా అధ్యక్షుడు సాయిలోకేశ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు భానుప్రకాష్ రెడ్డి, కోలా ఆనంద్, రాజంపేట ఎన్నికల ఇన్‌చార్జి సురేష్ రెడ్డి, చంద్రమౌళి, రాష్ట్ర కార్యదర్శి నాగోతు రమేశ్‌నాయుడు, పీలేరు అసెంబ్లీ ఇన్‌చార్జి పొత్తూరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శి గుణశేఖర్ పాల్గొన్నారు.



ఏర్పాట్లపై సూచనలు చేస్తున్న ఎస్పీజీ బృందం



సిద్ధమవుతున్న సభా ప్రాంగణం

వైసీపీని ఓడించేంత వరకు నిద్రపోం..

● నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి

రైల్వేకోడూరు, మే 4: నియోజకవర్గంలో వైసీపీని ఓడించేంత వరకు నిద్రపోమని టీడీపీ ఇన్‌చార్జి ముక్కా రూపానందరెడ్డి, ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి తెలిపారు. శనివారం నియోజకవర్గం లో ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్ విజయం తథ్యమని తెలిపారు. జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు కలసి కట్టుగా పని చేస్తున్నారన్నారు. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా, ఇబ్బందులు పెట్టినా లెక్క చేయకుండా పోరాడుతున్నామన్నారు. జనసేన మెజార్టీ భారీగా ఉంటుందన్నారు. ప్రజలు కూటమికి అండగా ఉన్నారన్నారు. అనంతరం ముక్కా రూపానందరెడ్డి, ఆయన సతీమణి వరలక్ష్మి పెళ్లి రోజు కావడంతో నాయకులు, కార్యకర్తలు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్, జనసేన రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర, రాయలసీమ జోన్ ఇన్‌చార్జి జోగినేని మణి, జనసేన నాయకులు ముద్దపోలు రామసుబ్బయ్య, గిద్దలూరు భాను, గ్రంధే బాలసుబ్రహ్మణ్యం, టీడీపీ నాయకులు గడికోట సుబ్బరాయుడు, బీజేపీ, టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్య లో పాల్గొన్నారు.

ఎంఆర్‌పీఎస్ ప్రచారం

కూటమి బలపరిచిన జనసేన పార్టీ అభ్యర్థి అరవ శ్రీధర్, రాజంపేట పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి ఎంఆర్‌పీఎస్ సంపూర్ణ మద్దతు ఇచ్చినట్లు రాష్ట్ర ఎంఆర్‌పీఎస్ నాయకులు వెంబడి రాధాకృష్ణ, నగిరిపాటి చెంగయ్య తెలిపారు. రైల్వేకోడూరు మండలంలో శనివారం కూటమి విజయం కోసం ముమ్మరంగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ అధినేత మంద కృష్ణమాదిగ పిలుపు మేరకు అరుంధతివాడల్లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఎన్నికల్లో వైసీపీని చిత్తు, చిత్తుగా ఓడించడం ఖాయమన్నారు. వైసీపీ అరాచకాలు, దాడులు, దౌర్జన్యాలు నేడు కంటికి కనపడుతున్నారన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దెదింపక పోతే ప్రజలకు న్యాయం జరగదని తెలిపారు. అరుంధతివాడల్లో ప్రజలు కూటమి వైపు ఉన్నారన్నారు. మాదిగ ప్రజలు తాయిలాలకు లొంగరని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఎంఆర్‌పీఎస్ నాయకులు పోలి హరిబాబు, చంటి శేఖర్, కర్రతోటి జనార్దన్, వంకాయల శివయ్య, తాడి సిద్ధయ్య, నగిరిపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

గెలుపే లక్ష్యం..

రైల్వేకోడూరు(రూరల్): గెలుపే లక్ష్యంగా ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ ఎన్నికల ప్రచారం సాగుతోంది. శనివారం మండలంలోని అనంతరాజుపేట పంచాయతీలో ఉమ్మడి కూటమి నాయకులకు గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి వరలక్ష్మి పెద్ద కోడలు రిషికా రెడ్డికి గ్రామస్తులు బాణసంచా, మంగళహారతులతో స్వాగతం పలికారు. ముక్కా వరలక్ష్మి ఇంటింటికి వెళ్లి టీడీపీ అధికారంలోకి రాగానే అమలు చేసే సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించారు. ఉమ్మడి కూటమి జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ గాజు గ్లాసు గుర్తుపై రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి కమలం గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


వైసీపీ నేతలను జనసేన పార్టీలోకి ఆహ్వానిస్తున్న అరవ శ్రీధర్

గెలుపు మాదే..

పుల్లంపేట: సార్వత్రిక ఎన్నికల్లో గెలుపు మాదే అని టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి కోడలు శిరీష రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శనివారం మండలంలోని రంగంపల్లి, గారాల మడుగు పంచాయతీలో ఉమ్మడి కూటమి నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాక్షస పాలనకు చరమగీతం పాడి, గాజు గ్లాసు గుర్తుకు ఓటేసి జనసేన అభ్యర్థిని గెలిపించి చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకుడు అజయ్ బాబు, సింగమాల శ్వేత, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ నేలపాటి రామచంద్రయ్య నాయుడు, పుల్లంపేట మండల అధ్యక్షుడు సుధాకర్ నాయుడు, ఉపాధ్యక్షుడు కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, యూనిట్ ఇన్‌చార్జ్ సుండు ఈశ్వరయ్య నాయుడు, మండల మాజీ అధ్యక్షుడు పోలూరు కృష్ణమ నాయుడు, అనిల్ కుమార్ జనసేన నాయకులు వర్ధన్న గారి ప్రసాద్ కొండెటి రమణ, కుప్పాల రామకృష్ణయ్య, మల్లి, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పాపిరెడ్డిపల్లిలో..

ఓబులవారిపల్లి: రానున్న ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పెద్దఓరంపాడు పంచాయతీలోని పాపిరెడ్డిపల్లి, వడ్డేపల్లి, హరిజనవాడ ల్లో ప్రజలు టీడీపీ ఇన్‌చార్జ్ ముక్కా రూపానంద రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. గ్రామస్తులు భారీ గజమాలతో గ్రామంలో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముక్కా రూపానంద రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తుందని ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే బాధ్యత తీసుకుంటామన్నారు. ఉ జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డికి ఓటు వేసి అఖండ మెజారిటీలో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో ముక్కా వరలక్ష్మి, ముక్కా రిషిక రెడ్డి, ముక్కా శిరీష రెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, కల్ల చలపతి, పున్నాటి వాసుదేవ రెడ్డి, ఉమ్మల్ రాజు పిచ్చి రాజు, సుబ్బరాజు, మాజీ మండల అధ్యక్షులు తమ్మీద తిరుపాల్, ఎన్.వి.ప్రసాద్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యం..

ఓబులవారిపల్లి: మండలంలోని లింగిరెడ్డిపల్లెలో బీజేపీ నాయకులు చిన్నిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పులపత్తూరు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర బాగుపడాలంటే ఉమ్మడి కూటమి అభ్యర్థులు అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

పెనగలూరు: మండలంలోని నారాయణ నెల్లూరు గ్రామంలో శనివారం జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్ సూపర్ సిక్స్‌పై దిగువ నారాయణ నెల్లూరు, ఇసుకపల్లి, హరిజనవాడ, ఎస్టీ కాలనీలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోడూరు జనసేన అభ్యర్థి అరవ శ్రీధర్‌కు గాజు గ్లాసు గుర్తుపైన రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లరి కిరణ్‌కుమార్ రెడ్డికి కమలం పూవ్వు గుర్తులపైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు మల్లయ్య, తోట పిచ్చయ్య, వాసు మండల ప్రధాన కార్యదర్శి కళ చంద్ర, నాగరాజు, ఉప్పు సిద్దిరామయ్య, జనసేన మండల అధ్యక్షుడు గోబూరు శ్రీహరి రాయల్ , కొనేటి హరి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీకి చెందిన పది కుటుంబాలు జనసేన కండువా కప్పుకున్నాయి.అనంతరం వారు మాట్లాడుతూ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కోసం పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు శ్రీహరి రాయల్, టీడీపీ సీనియర్ నాయకులు కె.నాగరాజు. కె. కళ చంద్ర తదితరులు పాల్గొన్నారు.


ముక్కా దంపతులను సత్కరించిన నాయకులు, కార్యకర్తలు


రైల్వేకోడూరు మండలం అరుంధతివాడ లో ప్రచారం చేస్తున్న ఎంఆర్‌పీఎస్ నాయకులు


ముక్కా వరలక్ష్మి, రిషిక రెడ్డిని సన్మానిస్తున్న గ్రామస్తులు


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న ముక్కా శిరీష రెడ్డి

ఏపీఎండీసీ ఉద్యోగులపై రాజకీయ చర్యలు తగదు

ఓబులవారిపల్లె, మే 4 : రాజకీయ నాయకుల ఒత్తిడి మేరకు ఏపీఎండీసీలో పనిచేసే ఉద్యోగులపై చర్యలు అన్యాయమని సీపీవో సుదర్శన్‌రెడ్డికి ఉమ్మడి పార్టీల నాయకులు వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ ప్రచారాలలో మంగంపేట సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగుల గ్రామా ల్లో ప్రచారానికి వచ్చిన ప్రతిపక్ష పార్టీల నాయకులతో ఉన్న ఫొటోలను ఏపీఎండీసీ అధికారులకు పంపి షోకాజ్ నోటీసులు ఇప్పించారని టీడీపీ నాయకులు కల్లా చలపతి, గునిపాటి రాయుడు, అనుమలగుండం చంద్రమోహన్, కొటారు రమణ, బీజేపీ నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి, జనసేన నాయకులు మంగారపు నరసింహులు, గునిపాటి శివ, మోడెం సిద్దయ్య, నారదాసు కృష్ణయ్య తెలిపారు. ప్రభుత్వ సంస్థల ఉద్యోగాలు చేస్తున్న వారు పార్టీ కండువాలు వేసుకొని ఎవరూ ప్రచారాలలో పాల్గొనరని తమ ఇంటికి నాయకులు వచ్చి మాట్లాడినప్పుడు ఫొటోలు తీసి ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని చెప్పడం అన్యాయమని సీపీవో సుదర్శన్‌రెడ్డికి తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు మంగంపేట టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డేంజర్ జోన్ గ్రామాల సమస్యలు పరిష్కరించండి

ఓబులవారిపల్లె, మే4 : ఏపీఎండీసీ సంస్థ అభివృద్ధికి ఇళ్లు, భూములు ఇచ్చి నిర్వాసితులుగా మారిన డేంజర్ జోన్ గ్రామాల ప్రజల సమస్యలు తీర్చడానికి ఇంకా ఎంత కాలం పడుతుందని మంగంపేట జనసేన, బీజేపీ, టీడీపీ నాయకులు ప్రశ్నించారు. ఈమేరకు శనివారం ఏపీఎండీసీ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. టీడీపీ సీనియర్ నాయకులు కల్లా చలపతి, గునిపాటి రాయుడు, బీజేపీ నాయకులు పులపత్తూరు రామసుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో ఏపీఎండీసీలోజరిగిన మోసాలు, అన్యాయాలు, అక్రమాలపై నిగ్గు తేల్చకుండా నీరుగార్చారన్నారు. గత సీపీవో రమణ ఉన్నప్పుడు జరిగిన అవినీతిపై ఏం చర్యలు తీసుకున్నారో చెప్పాలన్నారు. 40 వేల టన్నులు ముగ్గురాయి దొంగిలించగా, దానికి సంబంధించిన ఎంట్రీలు కూడా లేకుండా చేశారన్నారు. మిల్లు లేని, టెండర్‌లో పాల్గొనని ఎక్స్‌పోర్ట్ కంపెనీలకు వేల టన్నుల రాయి ఎలా కేటాయించారని ప్రశ్నించారు. నిర్వాసిత గ్రామాలైన ఆర్‌ఆర్ 1, 2లకు షిఫ్టింగ్ చార్జ్‌లు, ఉద్యోగాలు ఇవ్వలేదని, ఇళ్ల స్థలాలు కూడా చూపలేదన్నారు. ఇన్ని ఉన్నా ఎంపీ, ఎమ్మెల్యే అధికార పార్టీ నాయకుల ఒత్తిడితో సంస్థలో పనిచేసే ఉద్యోగులపై రాజకీయ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు ఇవ్వడం ఏమిటని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో హరికృష్ణ, గల్లా శ్రీనివాసులు, జనసేన నాయకులు మంగరపు నరసింహులు, గునిపాటి శివ, మోడెం సిద్దయ్య, నారదాసు కృష్ణయ్య తదితర టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

దివ్యాంగులు, వయోవృద్ధులకు ఇంటి వద్దనే ఓటు

సుండుపల్లె, మే4: సుండుపల్లె మండల వ్యాప్తంగా 23 మంది దివ్యాంగులు, వయో వృద్ధులు ఇంటివద్దనే ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. శుక్రవారం నుంచి వారు ఇంటి వద్ద ఓటు వేసే అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. దీంతో మండలంలో శనివారం దివ్యాంగులు, వయో వృద్ధులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ముందుగా దరఖాస్తు చేసుకున్న వారికి మాత్రమే ఈ అవకాశాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. శనివారం సమీపంలోని రెడ్డెన్నగారిపల్లె, అక్కంపల్లి, తిమ్మసముద్రం, జీ.రెడ్డివారిపల్లె గ్రామ పంచాయతీ, ముదుంపాడు గ్రామ పంచాయతీల్లో పలువురు ఇంటి వద్దనే ఓటు హక్కును వినియోగించుకున్నారు. సుమారు 15 మంది వరకు శుక్ర, శనివారాల్లో ఓటు హక్కును వినియోగించుకున్నట్లు సమాచారం. 23 మందిలో ఒక ఓటరు మృతి చెందినట్లు సంబంధిత అధికారులు తెలిపారు.

నేడు ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్

రైల్వేకోడూరు, మే 4: రైల్వేకోడూరు శాసనసభ నియోజకవర్గానికి చెందిన ఎన్నికల విధుల్లో పాల్గొనబోవు ప్రభుత్వ ఉద్యోగులు ఈ నెల 5న తేది హెచ్‌ఎంఎం హైస్కూలు కేంద్రంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్నికల అధికారిణి లీలారాణి శనివారం తెలిపారు. ఇతర జిల్లాలలో ఓటు హక్కు కలిగి ఉన్న వారు 6వ తేదీ నుంచి 8 వరకు జిల్లా ప్రధాన కేంద్రం రాయచోటిలో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఇతర నియోజకవర్గాల్లో ఓటు హక్కు కలిగిన ఉద్యోగులు ఈ నెల 5న నియోజకవర్గ కేంద్రంలో ఓటు హక్కు నినియోగించుకోవాలన్నారు. ఇన్షియల్ ఓటర్స్ ఈనెల 6 నుంచి 8 వరకు తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రైతు భరోసా కేంద్రం-2లో ఓటు హక్కు వినియోగించు కోవచ్చునని తెలిపారు. మరింత సమాచారం రైల్వేకోడూరు ఎన్నికలకేంద్రంలో తెలుసు కోవాలన్నారు.

హాకీ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

రాయచోటిటౌన్, మే4: పట్టణంలోని బాల, బాలికలు హాకీ శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాకీ అకాడమీ అన్నమయ్య జిల్లా సెక్రటరీ ఇడగొట్టు నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన హాకీ అసోసియేషన్ ఫౌండర్ సీఐ చంద్రశేఖర్, జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ చంద్రశేఖర్‌లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ వేసవి సెలవుల్లో రాజు హాకీ అకాడమీ నేతృత్వంలో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.

ఈ శిక్షణకు హాజరయ్యే క్రీడాకారులకు స్టిక్, బంతి ఉచితంగా ఇస్తామన్నారు. క్యాంప్ అనంతరం శిక్షణలో పాల్గొన్న క్రీడాకారులకు ప్రశంసా పత్రాలు కూడా ఇస్తామన్నారు. ఉదయం 5 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి 7 గంటల వరకు శిక్షణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హాకీకోచ్‌లు సుబ్బు, నారాయణ, రాజీ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

సంబేపల్లె, మే4: స్థానిక్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రంతోపాటు గుట్టపల్లి, గుడియవాండ్లపల్లెలోని పోలింగ్ కేంద్రాలను ఎన్నికల అబ్జర్వర్ దిల్ నవాజ్ అహ్మద్ శనివారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యుత్ సౌకర్యం, వికలాంగుల పోలింగ్ కేంద్రం వద్ద ర్యాంపు, ఫ్యాన్లు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఏమైనా చిన్న చిన్న లోటుపాట్లు ఉంటే సరిదిద్దుకోవాలని సూచించారు. ఎన్నికల అబ్జర్వర్‌తో పాటు ఎస్‌ఐ రామకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ వెంకట సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

వన్యప్రాణులకు తాగునీటి ఏర్పాట్లు

రామాపురం, మే 4: కడప- చిత్తూరు 40వ జాతీయ రహదారిలో రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌రోడ్డులోని మూగజీవులకు నీలకంఠావుపేటకు చెందిన షేక్. మహబూబ్‌బాషా, సీహెచ్ ఇషాద్‌అహ్మద్, సమీరాఖాన్‌లు శనివారం మూగజీవులకు ట్యాంకుల ద్వారా తాగునీటి సరఫరా చేశారు. ఈ వేసవిలో ఇక్కడ చూసిన నేటి సమస్య ఉండడంతో పెద్దమనస్సు చేసుకొని మూగజీవులకు ఘాటు రోడ్డుపై ఏర్పాటు చేసిన నీటి తొట్లలో నీటిని నింపి దాహం తీర్చారు.

చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి : మండిపల్లి

రామాపురం, మే 4: చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని రాయచోటి టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. మండలంలోని బండపల్లి పంచాయతీ నందలూరువాండ్లపల్లె, పొత్తుకూరుపల్లె, హరిజనవాడ, బైనేనిహరిజనవాడ, బండపల్లి వెంకటరెడ్డిగారిపల్లె, కుమ్మరపల్లి పంచాయతీలోని కుమ్మరపల్లి, నడిగడ్డపల్లి, దూదేకులపల్లి, మిద్దెకాడపల్లి, హరిజనవాడ, రెడ్డివారిపల్లె, చురుకవాండ్లపల్లె, మన్నేరువాండ్లపల్లె, కుర్వపల్లెల్లో శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తుకు గ్యారెంటీలో భాగంగా 18 ఏళ్లు నిండిన మహిళలకు నెలకు రూ.1500, తల్లికి వందనం పథకం చిన్నారులకు ఒక్కొక్కరికి ఏడాదికి రూ.15 వేలు, దీపం కింద ప్రతి కుటుంబానికి ఉచితంగా ఏడాదికి మూడు సిలిండర్లు, మహిళలందరికీ టికెట్ లేని ప్రయాణం, అన్నదాత పథకం కింద ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి రైతుకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం, ఇంటింటికి కొళాయి పథకం కింద ప్రతి ఇంటికి రక్షిత మంచినీటి పథకం, రాష్ట్రంలోని నిరుద్యోగులకు 20 లక్షలు ఉద్యోగాలు, ప్రతి నిరుద్యోగి యువగళం నిధి కింద నెలకు రూ.3 వేలు ఇవ్వడంతోపాటు, బీసీలకు రక్షణ చట్టం తెచ్చి వారికి అన్ని విధాలా అండగా నిలుస్తామన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో తనను, నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎం. రమేశ్‌రెడ్డి, నందలూరి కరుణాకర్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, వెంకట బసిరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, నారాయణరెడ్డి, సూర్యకుమార్‌రెడ్డి, సహదేవరెడ్డి, రాంమోహన్‌రెడ్డి, ఊరగాయల బసిరెడ్డి, రాజారెడ్డి, సుకుమార్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, బసిరెడ్డి, చెన్నారెడ్డి, ప్రదీప్‌రెడ్డి, నాగేంద్ర, రామిరెడ్డి, కృష్ణారెడ్డి, మస్తాన్, పెంచల్‌రెడ్డి, రామకృష్ణారెడ్డి, మండల ముఖ్య నాయకులు, గ్రామ ముఖ్య నాయకులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కార్యకర్తలు పాల్గొన్నారు.

సంబేపల్లె: రాయచోటి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే సైకిల్ గుర్తుకు ఓటేసి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని, కమలం గుర్తుకు ఓటేసి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డికి గెలిపించాలని మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరిత, సోదరీమణులు శ్రీలత, శ్రీవిద్య, మరదలు సౌమ్యరెడ్డిలు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం సంబేపల్లె మండలం దుద్యాల గ్రామం వడ్డెపల్లె, ఓదేటి వాండ్లపల్లె, మహమ్మద్‌నగర్, పల్లంవాండ్లపల్లి, మోపురంపల్లి, రెడ్డివారిపల్లె, కొండకింద హరిజనవాడ, వడ్డీవాండ్లపల్లెలో స్థానిక నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మల్లు నరసారెడ్డి, టీడీపీ నాయకులు కోటిరెడ్డి, హరినాథరెడ్డి, నూరెకరాల రంగారెడ్డి, సర్పంచ్ ఎద్దుల లక్ష్మీదేవి, ఉపసర్పంచ్ మౌనిక, ఎస్సీ సంఘం నాయకుడు చిన్నప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్ సహదేవ, వర్దిరెడ్డెన్న, రఘునాథ, ఆంజనేయులు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

గాలివీడు: ప్రజా సంక్షేమమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని రాష్ట్ర టీడీపీ రైతు సంఘం కార్యదర్శి వెంకటశివారెడ్డి అన్నారు. శనివారం మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి మద్దతుగా మండలంలోని నూలివీడు పంచాయతీ నాగూరివాండ్లపల్లెలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది శూన్యమని తెలిపారు. చంద్రబాబు అమలు చేయనున్న వివిధ రకాల పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి, టీడీపీ నాయకులు కృష్ణాంజనేయులు, రాఘవరెడ్డి, గంగాధర, సాయి, బాంబుల శివారెడ్డి, చంద్ర, ఫయాజ్, పెద్దిరెడ్డి, ఎంఆర్‌పీఎస్ శివ, జనార్దన, రామచంద్రారెడ్డి, కృష్ణమూర్తి, నాగూరి నారాయణరెడ్డి, కృష్ణాంజనేయులు పాల్గొన్నారు.

రాయచోటిటౌన్: రాయచోటి మున్సిపాలిటీ పరిధిలో 27 వార్డులో శనివారం మండిపల్లి కుటుంబ సభ్యులు ప్రచారం నిర్వహించారు. రాంప్రసాద్‌రెడ్డి సతీమణి హరితమ్మ, మండిపల్లి రాహుల్‌కుమార్‌రెడ్డి, సోదరీమణులు శ్రీలతమ్మ, శ్రీవిద్యలు టీడీపీ నేతలతో కలిసి ఇంటింట ప్రచారం నిర్వహించారు. పలువురు వార్డు నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


ఎన్డీఏ అభ్యర్థులను గెలిపించండి

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి ఉమ్మడి అభ్యర్థులైన రాయచోటి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించలని భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ పాలగిరి శ్రీనివాసకుమార్‌రాజు పిలుపునిచ్చారు. శనివారం రాయచోటి పట్టణంలోని పాత రాయచోటిలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రం ఇస్తున్న పథకాల పేర్లతో పాటు, రంగులు మార్చి, తానే అభివృద్ధికి పునాది అని కాకమ్మ కథలు చెప్పి ప్రజలను మభ్య పెడుతున్న సైకో జగన్‌రెడ్డిని ఇంటికి పంపించే రోజులు దగ్గర పడ్డాయన్నారు. ఎన్నికల ఇన్‌చార్జి ఆంజనేయులు, అసెంబ్లీ కోకన్వీనర్ కే. నిర్మల్‌కుమార్, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రేపన శివప్రసాద్, బొగ్గవరపు మల్లికార్జున, కుమార్‌రాజా తదితరులు పాల్గొన్నారు.



ఓటర్లతో ముచ్చటిస్తున్న మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

వంద రోజుల్లో మాదక ద్రవ్యాల కట్టడి

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే మరో వంద రోజుల్లో రాష్ట్రంలో మాదకద్రవ్యాల కట్టడితో పాటు చెత్తపన్ను రద్దు, ఇంటింటికి కొళాయి, మున్సిపాలిటీల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్‌బాషా అన్నారు. శనివారం ఆయన రాయచోటి పట్టణంలోని ఎస్‌ఎన్ కాలనీలోని టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మార్పు కోసం టీడీపీ అభ్యర్థి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాబోయేది తెలుగుదేశం పార్టీ, కాబోయే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడే అనే విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి తట్టా, బుట్టా సర్దుకుంటున్నారని చెప్పారు. ఓడిపోయే శ్రీకాంత్‌రెడ్డికి ఓటు వేసి దుర్వినియోగర చేయవద్దని పిలుపునిచ్చారు. రమణారెడ్డి, రవీంద్రారెడ్డి, సంజీవరెడ్డి, దేవేంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఇంటింటి ప్రచారంలో హరితమ్మ


నాగూరివాండ్లపల్లెలో టీడీపీ నాయకుల ప్రచారం


మాట్లాడుతున్న బీజేపీ నేత డాక్టర్ శ్రీనివాసకుమార్‌రాజు

ప్రజల ఆస్తులను కాజేసేందుకే భూ హక్కుల చట్టం

● టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయకుంటే మరో ఉద్యమం ● ప్రభుత్వానికి న్యాయవాదుల హెచ్చరిక ● ఓటు తోనే ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

రాయచోటిటౌన్, మే4: దేశంలో 29 రాష్ట్రాల్లో లేని భూహక్కుల చట్టాన్ని (టైటిలింగ్ యాక్ట్) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకొచ్చి ప్రజల ఆస్తులకు భద్రత లేకుండా చేసిందని, ప్రభుత్వం దీనిని వెంటనే రద్దు చేయకుంటే మరో బలమైన ఉద్యమాన్ని చేయవల్సి వస్తుందని రాయచోటి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పీ. రెడ్డెయ్య ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఏదైనా కొత్త చట్టం తేవాలనుకుంటే ఉన్న చట్టాల కంటే మెరుగైనదిగా ఉండాలి. కానీ, వైసీపీ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ యాజమాన్య హక్కుల చట్టం-22తో ప్రజల ఆస్తులకు ఏ మాత్రం భద్రత లేదన్నారు. ప్రజల ఆస్తులకు టైటిలింగ్ చట్టంతో శాశ్వత హక్కును కలిగిస్తామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, వారికి శాశ్వతంగా ఆస్తులు దూరమయ్యే పరిస్థితులు ఈ చట్టంతో వస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులను న్యాయమూర్తులను చేస్తూ ప్రజల ఆస్తులకు హక్కులను వారు నిర్ణయించే ట్లుగా ఈ చట్టం ఉందని, దీనివలన న్యాయవ్యవస రాజ్యాంగం కల్పించిన స్వతంత్రతను కోల్పోయే పరిస్థితి వస్తుందని, దీంతో ప్రభుత్వంలో ఉండే రాజకీయ నాయకులు చెప్పినట్లు భూముల హక్కులు నిర్ణయించబడతాయని, ఈ పరిస్థితి సమాజానికి ప్రమాదకరమన్నారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా 553 సివిల్ కోర్టులు 12 వేల మంది సిబ్బంది నిర్విరామంగా పనిచేస్తున్నా కేసులు ఆలస్యం అవుతున్నాయన్నారు. అయితే టైటిలింగ్ యాక్ట్ ప్రకారం 26 ట్రిబ్యునల్స్ రాష్ట్రంలో పనిచేసి త్వరితగతిన కేసులు పరిష్కరిస్తామని చెప్పడం అందరి చెవుల్లో పువ్వులు పెట్టడమేనన్నారు. ఈ చట్టం అమల్లోకి వస్తే సివిల్ కోర్టుల్లో వివాదాల పరిష్కారానికి కేసులు వేయడం కుదరదని, ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను హైకోర్టులో రివిజన్ మాత్రమే చేయవచ్చునని, దీనివలన ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ట్రిబ్యునల్స్‌లో భూమి హక్కు పత్రాలన్నింటిపైన సమగ్ర విచారణ ఉండదని, రాజకీయ నాయకులు చెప్పిన విధంగా రెవెన్యూ అధికారుల విచారణలు జరుగుతాయన్నారు. వివాదాలను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ప్రతి మండలానికి ఒక కోర్టును ఏర్పాటు చేస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని, అలా కాకుండా న్యాయవ్యవస్థను తన చేతుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వం ఈ చట్టం ద్వారా ప్రయత్నించడం సరైంది కాదన్నారు. ఈ చట్టంతో ప్రజల ఆస్తులకు భద్రత లేదని, దీనిని వెంటనే రద్దు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు, ప్రజా సంఘాలు రెండు నెలల పాటు వివిధ రూపాల్లో ఉద్యమించినప్పటికీ ప్రభుత్వం చాప కింద నీరులాగా ఈ చట్టాన్ని అమలు చేయాలని చూస్తోందన్నారు. అదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా మరో బలమైన ఉద్యమాన్ని చేయవల్సి వస్తుందని వారు హెచ్చరించారు. ఇలాంటి రాజ్యాంగ విరుద్ధమైన చట్టాలు చేస్తున్న ప్రభుత్వాలకు ఓటుతోనే బుద్ధి చెప్పాలని ప్రజలకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి డీ. నాగముని, న్యాయవాదులు రాజ్‌కుమార్‌రాజు, ఆనందకుమార్, చిన్నయ్య, నరసింహారెడ్డి, హుమయూన్‌బాషా, రెడ్డిబాషా, రవిశంకర్, ఇలియాస్‌బాషా, వరలక్ష్మి, ఖుష్బూ, ఉత్తేజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్. ప్రభాకర్‌రెడ్డి


రాజంపేటలో జరిగిన యువగళం సభలో నారా లోకేష్‌తో కలిపి విజయకేతనం చూపుతున్న సుగవాసి బాలసుబ్రమణ్యం


సభలో నారా లోకేష్ ఎదుట ప్రత్యర్థుల విమర్శలపై విరుచుకుపడుతున్న సుగవాసి బాలసుబ్రమణ్యం


యువగళంలో సుగవాసి బాలసుబ్రమణ్యంను ఆప్యాయంగా హత్తుకుంటున్న నారా లోకేష్


యువగళం సభలో నారా లోకేష్ ఎదుట తన ప్రజలకు నమస్కరిస్తున్న సుగవాసి బాలసుబ్రమణ్యం

యువగళంతో నూతనోత్సాహం

- కార్యకర్తల్లో జోష్ నింపిన నారా లోకేశ్
- సభ సూపర్‌సక్సెస్

రాజంపేటటౌన్, మే 4: రాజంపేటలో శనివారం సాయంత్రం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహించిన యువగళం సభ సూపర్‌సక్సెస్ అయ్యింది. దీంతో రాజంపేట టీడీపీలో నూతనోత్సాహం నెలకొంది. ఎన్నికల ముందు టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్, శనివారం టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం సభతో రాజంపేట తెలుగుదేశం పార్టీలో రెట్టింపు ఉత్సాహం నెలకొంది. ఎన్నికల ముందు ఈ కార్యక్రమాలు నిర్వహించడంతో నియోజకవర్గంలోని ఆరు మండలాల క్యాడర్ ఒక్కసారిగా పుంజుకుంది. కేవలం వారం రోజుల్లో జరిగే సార్వత్రిక ఎన్నికలకు ఈ సభలు ఎంతో ఉపకరించనున్నాయి. నారా లోకేష్ యువగళం కార్యక్రమాన్ని నిర్వహించి నిరుద్యోగ యువతకు అన్ని రకాలా భరోసా కల్పించారు. 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తామని, ఈ ప్రాంతాలకు కొత్త పరిశ్రమలను తీసుకొస్తామని నిరుద్యోగ యువతీ, యువకులను అన్ని రకాలా ఆదుకుంటామని చెప్పడంతో యువకులు సంతోషానికి గురయ్యారు. యువకులకు, నిరుద్యోగులకు నారా లోకేష్ ఇచ్చిన ఉద్యోగ హామీలు వారిలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. యువతులకు ఉద్యోగాలతో పాటు, వారిని ఆర్థికంగా ఆదుకుంటామని, ప్రత్యేక చట్టాల ద్వారా రక్షణ కల్పిస్తామని ప్రకటించడంతో వారిలో కూడా కొత్త జోష్ నెలకొంది. ఈ విధంగా ఎంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో ఎంతో మంది యువతీ, యువకులతో కలిసి వారి గళాన్ని వింటూ వారి ఆలోచనలను పంచుకున్నారు. రాజంపేట టీడీపీ అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యం ఈ వేదికను పంచుకోవడం, నియోజకవర్గంలోని యువకులంతా ఈ కార్యక్రమంలో పాల్గొనడం, సుగవాసిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునివ్వడంతో యువకులంతా టీడీపీ వైపు మొగ్గు చూపడానికి అవకాశం కలిగింది.. ఈ సందర్భంగా సుగవాసి ఎంతో ఉత్సాహంతో తన గళాన్ని గట్టిగా వినిపించారు. తాను వచ్చిన 30 రోజుల్లోనే అధినేతల వద్ద రాజంపేటను జిల్లా కేంద్రం చేయిస్తానన్న వాగ్దానాన్ని ప్రకటించుకోవడం, ఆయన విజయానికి కీలక పాత్ర పోషించనుంది. అన్ని విధాలా నష్టపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ముంపు బాధితులు, రైతులు, బాధితులకు అన్ని రకాలా న్యాయంచేస్తామని చెప్పడం కూడా టీడీపీ గెలుపునకు ఎంతో ఉపకరించనుంది. ఈ సందర్భంగా సుగవాసి బాలసుబ్రమణ్యం ప్రత్యర్థులపై గుప్పించిన విమర్శలు యువతలో బాగా నాటుకున్నాయి. ఇక్కడే పుట్టి పెరిగి రాజకీయంగా లాభపడి ఉన్నత పదవులు పొంది ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేసుకోలేకపోయిన వారు స్థానికులా.. కేవలం 30 రోజుల్లో ఈ ప్రాంతంపై అడుగు పెట్టి.. ఈ ప్రాంతాన్ని జిల్లా కేంద్రం చేయించే ప్రకటనపై ప్రధాన నాయకుల వద్ద హామీ ఇప్పించుకున్న నేను స్థానికుడినా అని పెద్ద చర్చకు దారితీసింది. ఇది వారంరోజుల్లో జరిగే ఎన్నికలకు బాగా తోడ్పడనుంది. ఇది టీడీపీ విజయానికి ఎంతో సహకరిస్తుందనడంలో అతిశయోక్తి లేదు.


యువగళం సభలో పెద్దఎత్తున పాల్గొన్న యువత

తనయుడి కోసం తండ్రి ఆరాటం

తన బిడ్డ సుగవాసి బాలసుబ్రమణ్య గెలుపు కోసం తన తండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు వయసు.. ఆరోగ్యం సహకరించకపోయినా ప్రచారానికి శ్రీకారం చుట్టారు. గా శనివారం రాజంపేట ప్రాంతంలో ఆయన ప్రచారాన్ని ప్రారంభించారు. రాజంపేట ప్రాంతీయుల ఇలవేల్పు భువనగిరి లక్ష్మీ నృసింహస్వామి ఆలయానికి వచ్చి తన బిడ్డను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పూజలు నిర్వహించారు. భువనగిరిపల్లె యువకులతో మాట్లాడి వారి మద్దతును కూడగట్టుకున్నారు. రాజంపేట పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన నాయకులను, యువకులను కలిసి వారి మద్దతును కూడగట్టారు. గతంలో ఆయన ఎంపీగా గెలుపొందిన సమయంలో ఈ ప్రాంతీయులతో ఉన్న సంబంధాలను నెమరువేసుకుంటూ నాయకులతోనూ, అభిమానులతో మాట్లాడారు. ఆయన ఎంతో ఉత్సాహంగా ఈ ప్రాంతంలో తిరిగారు. ఆరోగ్యం సహకరించకపోయినా ఎంతో ఉత్సాహంగా అందరితో మాట్లాడుతూ తన కుమారుడు బాలసుబ్రమణ్యంను మీ బిడ్డగా భావించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడంతో చాలా మంది బాలసుబ్రమణ్యంకు జై కొడుతున్నారు. ఏదేమైనా శనివారం నారా లోకేష్ రావడం, దానికి తోడు ఎంతో గుర్తింపు కలిగిన ప్రజాప్రతినిధిగా సుదీర్ఘకాలం ఈ ప్రాంత ప్రజలతో సంబంధాలున్న సుగవాసి పాలకొండ్రాయుడు తన బిడ్డ కోసం ప్రచారం నిర్వహించడం ఇటు తెలుగుదేశం పార్టీకి, ప్రధానంగా సుగవాసి బాలసుబ్రమణ్యం విజయానికి బాగా కలిసివచ్చే అంశం.

పెద్దఎత్తున ప్రచారం

రాజంపేట పట్టణంతోపాటు ఆరు మండలాల్లో శనివారం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంత మండల నాయకులు, గ్రామ నాయకులు, బూత్ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొని బాలసుబ్రమణ్యంను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

నందలూరు: మండలంలోని నాగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీ కుమ్మరపల్లెలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు జగన్‌మోహన్ రాజు ఇంటింటి ప్రచారంలో పాల్గొని రాజంపేట ఎమ్మెల్యే అభ్యర్థి సుగవాసి బాలసుబ్రమణ్యంకు సైకిల్ గుర్తుపై, ఎన్‌డీఏ పార్లమెంటు అభ్యర్థి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డికి కమలం గుర్తుకు టు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో ఎన్‌డీఏ అభ్యర్థులను గెలిపించుకొని చంద్రబాబునాయుడుని సీఎం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శివరామరాజు, నాగిరెడ్డిపల్లె మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, టీడీపీ నాయకులు తోట శివ, సుదర్శన్, హరి, పలువురు టీడీపీ నాయకులు, బీజేపీ, జనసేన, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి విజయానికి కృషి చేయండి

ఎన్‌డీఏ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజు కోరారు. శనివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో క్లస్టర్, యూనిట్, బూత్ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమన్వయంతో అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలని, విభేదాలు వీడి స్వయంగా ప్రచారంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అన్ని విధాలా అండగా ఉంటానని నాయకులకు జగన్‌మోహన్‌రాజు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు దుర్గాప్రవీణ్‌కుమార్, గణపతి శంకర్, నారపుశెట్టి శివయ్య, షర్మిల, గంధం గంగాధర్, జ్యోతి శివ తదితరులు పాల్గొన్నారు.

వీరబల్లి: మా అన్న సుగవాసి బాలసుబ్రమణ్యంకు ఓట్లు వేసి ఆశీర్వదించండి వీరబల్లి మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తామని టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబు కోరారు. శనివారం సానిపాయి పంచాయతీలో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా కుందేళ్ల నాగయ్య, ఎంపీటీసీ మాజీ సభ్యుడు ఖాదరయ్య ఆధ్వర్యంలో 15 కుటుంబాలు టీడీపీలో చేరాయి. వారికి పార్టీ కండువాలు కప్పి ప్రసాద్‌బాబు పార్టీలోకి ఆహ్వానించారు. తన మీద నమ్మకంతో పార్టీలో చేరినందుకు మీకు ఎలాంటి సమస్య వచ్చినా మీకు తమ కుటుంబం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు భానుగోపాల్ రాజు, రెడ్డప్పరెడ్డి, సురేంధర్‌రెడ్డి, నేతి ఆంజనేయులు, జయరాం యాదవ్, ఖాదరయ్య, నాగయ్య, నీతి రమేష్, జనసేన నాయకులు గుగ్గిళ్ల నాగార్జున, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.


నందలూరులో ప్రచారం నిర్వహిస్తున్న జగన్‌మోహన్‌రాజు


వయస్సు సహకరించకపోయినా యువకుల సహకారంతో తనయుడు బాలసుబ్రమణ్యం తరపున ప్రచారం చేస్తున్న సుగవాసి పాలకొండ్రాయుడు


యువగళం సభలో కేరింతలు కొడుతున్న యువత



రాజంపేట పట్టణం బలిజపల్లెలో ప్రచారం చేస్తున్న మాజీ కౌన్సిలర్ చంద్రమౌళి, బాలసుబ్రమణ్యంను గెలిపించాలంటూ ప్రచారం చేస్తున్న పాలకొండ్రాయుడు

ఈవీఎంల ర్యాండమైజేషన్ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అభిషిక్త్‌కిశోర్

రాయచోటి (కలెక్టరేట్), మే 4: ఈవీఎంల రెండవ సప్లిమెంటరీ ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్‌కిశోర్ తెలిపారు. శనివారం రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్, ఎన్నికల అబ్జర్వర్లు ఓంప్రకాశ్ బంకర్, ఎస్‌జీమూన్‌లతో కలిసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకంగా రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గానికి సంబంధించి 2వ సప్లిమెంటరీ ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో డీఆర్‌వో సత్యనారాయణ, డ్వామా పీడీ మద్దిలేటి, ఎన్నికల నిర్వహణ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ కేంద్రాల్లో పటిష్ట ఏర్పాట్లు

జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఏర్పాట్లను పటిష్టంగా పూర్తి చేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అభిషిక్త్ కిశోర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల 5, 6వ తేదీల్లో జిల్లాలోని నియోజకవర్గాలు, జిల్లా కేంద్రంలో నిర్వహించే పోస్టల్ బ్యాలెట్‌ను ఓటరుగా నమోదై ఎన్నికల విధుల్లో పాల్గొంటూ దరఖాస్తు చేసుకున్న వారందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ఓటు కలిగిన వారందరూ ఆయా నియోజకవర్గాల్లోని ఫెసిలిటేషన్ కేంద్రాల్లో అలాగే ఇతర జిల్లాలో ఓటు కలిగిన వారు జిల్లా కేంద్రంలో ఫెసిలిటేషన్ కేంద్రంలో పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలన్నారు.

యువత ఓటుతోనే వైసీపీకి బుద్ధి చెప్పండి

- టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

కడప(ఎర్రముక్కపల్లె), మే 4: యువత ఓటుతో వైసీపీకి బుద్ధి చెప్పాలని టీడీపీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శనివారం కడప నగరం బృందావన కాలనీలో తెలుగుయువత నగర అధ్యక్షుడు ప్రసాద్‌రెడ్డి అధ్యక్షతన తెలుగుయువత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల్లో రాష్ట్రం అన్ని విధాలుగా నష్టపోయిందని, రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే టీడీపీ అధికారంలోకి వస్తేనే సాధ్యమవుతుందన్నారు. కడప ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మాధవీరెడ్డికి యువత ఓట్లు వేసి వేయించి మెజార్టీ గెలిపిచాలని అన్నారు. అధికారంలోకి వచ్చాక కడప నగరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ఉన్న యువతకు కొప్పర్తి పరిసర ప్రాంతాల్లో వందల సంఖ్యలో పరిశ్రమలు ఏర్పాటు చేసి వేల మందికి ఉపాధి కల్పిస్తావన్నారు. కడప అభివృద్ధినే లక్ష్యంగా పనిచేస్తామని తెలిపారు. యువతకు 20 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని, 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పారు. చంద్రబాబు సహకారంతో కడప నగరాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కడప నియోజకవర్గం పరిశీలకులు కుసుమకుమారి, టీడీపీ నాయకులు శివకొండారెడ్డి, ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు రవిశంకర్‌రెడ్డి, జనసేన నాయకులు తుంగా రమణయ్య, తెలుగుయువత రాష్ట్ర కార్యదర్శి జియావుద్దీన్, జనసేన రాష్ట్ర కార్యదర్శి సాయి, కళ్యాణ్, రాజు, చక్రి, సునీల్, వెంకటరమణ, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

పెన్షన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగి..

వడదెబ్బతో వృద్ధురాలు మృతి

నందలూరు, మే 4: మండలంలోని నాగిరెడ్డిపల్లె పంచాయతీ నారాయణరాజుపేట గ్రామానికి చెందిన నాయనపల్లి చిన్నక్క (70) శనివారం తెల్లవారుజామున వడదెబ్బతో మృతి చెందింది. మృతురాలు శుక్రవారం పింఛన్ కోసం బ్యాంకుల చుట్టూ తిరిగింది. ఆమెకు ఏ బ్యాంకులోను పింఛన్ పడలేదు. దీంతో అన్ని బ్యాంకులు చుట్టూ ఎండలో తిరగడంతో వడదెబ్బకు గురై మృతి చెందింది. మృతురాలికి భర్త చనిపోవడంతో కొడుకు దగ్గర ఉంటోంది.



నినువీడని నీడను నేను...

అమ్మో.. ఫోన్ కాల్



మైదుకూరు, మే 4: ఎన్నికల ప్రచారంతో చేతిలో ఫోన్‌తో చికాకే. చీటికి మాటికి రాజకీయ నేతలు, పోటీలో ఉన్న అభ్యర్థుల ఫోన్ కాల్స్, రికార్డెడ్ వాయిస్‌తో విసిగిస్తున్నారు. ఎన్నికల్లో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం కూడా వస్తోంది. ఉదయం నుంచీ రాత్రి వరకు సెల్ ఫోన్లలో వాయిస్ కాల్స్ ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నేను ఫలానా పార్టీ అభ్యర్థిని, నా ఎన్నికల గుర్తు ఫలానా అని చెబుతున్నారు. మీకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా.. మీ ఓటు వేసి నన్ను గెలిపించండంటూకొన్ని, మ్యానిఫెస్టోలతో కొన్ని, కులసంఘాలతో మరి కొన్ని ఫోన్లు వస్తున్నాయి. వీటన్నింటికీ తోడుగా మీ నియోజకవర్గంలో ఓటు ఏవరికి వేస్తున్నా రు అంటూ వాయిస్‌కాల్స్ వస్తున్నాయి. చాలా బిజీగా ఉన్నప్పుడూ ఈ ఫోన్స్ వస్తే ఇక అంతే సంగతులు

గుర్తుంచుకో....

బీప్ శబ్దం గమనించాలి

ఓటు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు పాటించాలి



కడప (ఎర్రముక్కపల్లె), మే 4: ఓటర్లు పోలింగ్‌బూత్‌లో ఈవీఎం బటన్ నొక్కి బీప్ మనివచ్చే శబ్దం గమనించాలి. శబ్దం రాకుంటే ఓటు దుర్వినియోగమైనట్లు బావించాలి. ఓటర్లు ఈవీఎం శబ్దంపై దృష్టి కేంద్రీకరించాలి. అనుమానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పోలింగ్‌బూత్‌లో ఉండే ముగ్గురు అధికారుల్లో మొదటి అధికారి మన వివరాలు పరిశీలించి ఒక స్లిప్ ఇస్తారు. రెండో అధికారి ఓటరు సంతకం తీసుకుంటారు. మూడో అధికారి ఓటరు చేతివేలికి ఇంకు మార్కు వేస్తారు. ఈ అధికారి వద్దే ఈవీఎం మాస్టర్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. అది నొక్కినప్పుడే ఈవీఎం యాక్టివేట్ అవుతుం ది. వెంటనే పక్కనే ఉన్న చార్ట్‌లో అభ్యర్థి పేరు, పార్టీ వివరాలు కనిపిస్తాయి. అప్పుడు ఓటరు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. బటన్ నొక్కినప్పుడు శబ్దం రాకపోతే ఓటు పడలేదని అర్థం. ఈవీఎం మానిటర్ కంట్రోల్ యూనిట్ యాక్టివేట్ చేయలేదని అర్థం చేసుకోవాలి. ఇది కూడా రిగ్గింగ్‌లో ఒక భాగమే. వృద్ధులు, కొత్త ఓటర్లు ఇది గమనించకుండా పోలిగ్‌బూత్ నుంచి వెళతారు. తరువాత బూత్‌లో ఉన్న వారు మన ఓటును దుర్వినియోగం చేస్తారు. ఓటు వేయడం మన హక్కు. దానిని జాగ్రత్తగా నిర్వర్తించాలి. ఏమైనా తేడా గుర్తిస్తే మాక్‌పోల్ స్లిప్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి.


గండికోటలో ఆగిపోయిన రోప్‌వే పనులు

ఊపిరి పోసిన నియోజకవర్గంపైనా

నిర్లక్ష్యమేల?

- 'ఒబెరాయ్' హోటల్ ఏమైంది సారూ...?
- పర్యాటక ప్రాంతంలో సమస్యల తిష్ట
- ఐదేళ్లుగా పట్టించుకోని వైసీపీ
- ఓట్ల కోసం మళ్లీ మోసపుచ్చే యత్నం
- జగనా... ! ఇదేనా గండికోట అభివృద్ధి

జమ్మలమడుగు, మే 4: బాహ్య ప్రపంచంలోకి అడుగిడిన జగన్‌కు ఊపిరి ఊదిన నియోజకవర్గం అభివృద్ధిపై కూడా నిర్లక్ష్యమేనా అంటూ పలువురు పర్యాటకులు, స్థానికులు ముఖ్యమంత్రి జగన్ తీరుపై మండిపడుతున్నారు. రాజులేలిన గండికోట చారిత్రాత్మక ప్రదేశం. ఎంతో అభివృద్ధి చెందాల్సిన ప్రాంతంలో జగన్ మార్కు అభివృద్ధి జరిగిందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జగన్ మార్క్ అభివృద్ధి అంటే సమస్యల వలయంలో చిక్కుకోవడమేనని విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పేరుగాంచిన ఒబెరాయ్ హోటల్‌ను గండికోటలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తూ శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగకపోవడానికి గల కారణాలు ఎవరికీ అంతుచిక్కడంలేదు. ఇదేనా గండికోట అభివృద్ధి అంటే పలువురు జగన్‌తీరును విమర్శిస్తున్నారు. వివరాల్లోకెళితే....

ఎంతో చారిత్రాత్మక ప్రదేశం గండికోట. గండికోటను అభివృద్ధి చేపట్టాలనే తలంపుతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గండికోట ఉత్సవాలు నిర్వహించడం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే ఆయన కుమారుడిగా ఆయన చేయగా పూర్తి కాని పనులను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పూర్తి చేయకపోగా వాటిపై నిర్లక్ష్యం వహించారు. ఫలితంగా పర్యాటక ప్రాంతంలో సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. 2017లో టీడీపీ ప్రభుత్వం గండికోట ప్రాంతంలో రోడ్లు, అభివృద్ధి చేసి గండికోట ఉత్సవాలు నిర్వహించారు. లోయ పక్కన దాదాపు రూ.7 కోట్లతో రోప్‌వే నిర్మించేందుకు అప్పటి మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తర్వాత కొంతవరకు పనులు జరిగి పిల్లర్స్ వరకు వచ్చేలోపు ప్రభుత్వం మారిపోయింది. అనంతరం వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏరోజూ అభివృద్ధి చేయాలని ఆలోచన వారికి లేకపోవడం దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. జమ్మలమడుగులో ముఖ్య

వ ం

త్రి జగన్ సభ ఏర్పాటు చేసి పులివెందుల తర్వాత తనకు జమ్మలమడుగు అని అభివృద్ధి చేస్తానని చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టాక ఐదేళ్లు దాటుతున్నా ఒబెరాయ్ హోటల్ పేరుతో శంకుస్థాపన మాత్రం చేశారు. గండికోట పరిసర ప్రాంతాల్లో నీటి సమస్యలున్నాయి. గ్రామ శివార్లలో మంచి నీటి ట్యాంకు ఉన్నా నిరుపయోగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కోట ప్రాంతం నుంచి బయటకు వచ్చి గండికోట కొట్టాలపల్లె వెళ్లే దారిలో కిలోమీటరు దూరం వెళ్లి నీళ్ల తెచ్చుకుంటున్నట్లు సర్పంచ్ గురుఈ


శ్వర్ తెలిపా

రు. నీటి

సమ







స్యపై ప్రస్తుత కలెక్టర్ విజయరామరాజుకు రెండేళ్లగా తెలియజేస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన వివరించారు. కోట పరిసర ప్రాంతాల్లో కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తవి మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోట అభివృద్ధి కోసం ఎక్కడైనా సమస్యలున్నచోట మరమ్మతు చేయడానికి పట్టించుకోవడంలేదని ఐదేళ్ల వైసీపీ పాలనలో గండికోట ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని వాపోతున్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మళ్లీ ఏదో విధంగా మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ఆటలు సాగవని విశ్లేషకులు వివరిస్తున్నా రు. ప్రస్తుతం వైపీకి ఆదరణ లేదని, పర్యాటక కేంద్రంలోని కొందరు ప్రజలు తెలిపారు. కోట ప్రాంగణం ఎదురుగా కత్తుల కోనేరు ఎండిపోయే దిశకు చేరుకుంది. చుట్టూ గోడలు కొన్ని చోట్ల పడిపోయాయని, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధాన్యాగారం ఎదురుగా లోయ ప్రాంతం వరకు మంచినీటి ఇబ్బందులున్నాయి. పర్యాటక ప్రాంతానికి వచ్చేవారు వెంట మంచినీటి క్యాన్లు ఎత్తుకుని రావాల్సి వస్తోంది. లేనిచో గండికోటలో కూల్‌డ్రింక్ షాపుల్లో నీళ్ల కొనుగోలు చేసి పర్యాటకులు దాహం తీర్చుకుంటున్నారు.

పండుటాకులే పావులుగా 'జగన్నాటకం'

- విపక్షాలపై పగ.. పండుటాకులకు సెగ
- ఇంటింటా పింఛన్ల పంపిణీకి సర్కారు మోకాలడ్డు
- అవ్వాతాతలు బ్యాంకుల్లో బాధలు పడేలా చేయాలనే...!

సుండుపల్లె, మే4: పండుటాకులే పావులుగా వైసీపీ సర్కారు 'జగన్నాటకం' ఆడిస్తోంది. ఇంటి వద్దకు వచ్చి పింఛన్లు ఇవ్వనియకుండా అడ్డుకోవడంతో వృద్ధులకు వైసీపీ సర్కారు కుయుక్తులు తేటతెల్లం అవుతున్నాయి. ఒకటి, రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటే సచివాలయాలకు పోలేని వృద్ధులు పది నుంచి 20 కిలో మీటర్ల దూరంలో ఉండే బ్యాంకులకు ఎలా వెల్లగలరని పలువురు వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ కుయుక్తులతో ముందెన్నడూ లేని బాధలు పడుతున్నారు. ఇళ్లకే వచ్చి పింఛను ఇచ్చే వీలున్నా ప్రభుత్వం బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తిప్పించేందుకు కుట్ర పన్నింది. విపక్షాల తీరువల్లే ఇబ్బందులొచ్చాయని నమ్మించేందుకు శతవిధాలా యత్నిస్తోంది. ఇదంతా జగన్ ఆడిస్తున్న నాటకమేనని పండులాకులు ఇప్పటికే గుర్తించారు. సుండుపల్లె మండల వ్యాప్తంగా 1909 మంది పలు రకాల పింఛన్లు తీసుకునే లబ్ధిదారులున్నారు. ఎన్నికల సమయంలో మాకే ఎందుకు ఇన్ని కష్టాలని వాపోతున్నారు. పింఛను సొమ్ము కోసం ఈ ఎండలో ఎక్కడెక్కడకు తిరగాలోనని ఆందోళన చెందుతున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఉన్నతాధికారుల తీరు అంతా జగన్నాటకంగానే కనిపిస్తోంది. గత నెలలో మండుటెండలో పింఛన్లు అందుకోవడానికి సచివాలయానికి వెళ్లి పదుల సంఖ్యలో వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. ఆ అనుభవం నుంచి గుణపాఠం నేర్వాల్సింది పోయి అంతకు మించి ఇబ్బదులకు గురిచేసేలా నిర్ణయం తీసుకున్నారు. పాలక పక్షానికి కొమ్ము కాసే ఉన్నతాధికారులు, ఈ పింఛన్ల పంపిణీ విధానం వెనుక వైసీపీ కుట్రలు, కుతంత్రాలు బాహాటంగానే కనిపిస్తున్నా.. వాటిని విపక్షాలపైనే రుద్దుతూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు.


బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్ దారులు

సాంకేతిక చిక్కులు అదనం

బ్యాంకుల్లో ఖాతాలున్నా చాలా కాలంగా లావాదేవీలు నిర్వహించకపోవడంతో ఆ ఖాతాలు స్తంభించి ఉంటాయి. మొదట వాటిని రెగ్యులరైజ్ చేయించాలి. ఇందుకు ఆధార్, అడ్రస్, పాన్‌కార్డు తదితరాలు సమర్పించి ఈకెవైసీ చేయించుకోవాలి. దీనికంతా మరో నాలుగు రోజుల వరకూ పట్టవచ్చు. ఇంత జరిగినా చివరకు వాటిలో నగదు జమ అవుతుందా లేదోనని లబ్ధిదారులు భయపడుతున్నారు. ఆధార్‌తో అనుసంధానం చేయని ఖాతాలు చాలా వరకు ఉన్నాయి. అవ్వాతాతల దగ్గర పాన్ కార్డులు ఎలా ఉంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మంది దగ్గర ఏటీఎం ఉండడం లేదు. వీరంతా బ్యాంకుకు వెళ్లి ఫారం నింపి ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది. ఏజెన్సీలో రోజంతా బ్యాంకుల దగ్గర పడిగాపులు కాసేగానీ సొమ్ము చేతికి అందే పరిస్థితి లేదు. మండుటెండల్లో ఇలా ఇబ్బందులకు గురిచేయడం తగదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మా శాపం తగులుతుంది జగన్



మమ్మల్ని బ్యాంకుల వద్దకు తిప్పితే మా ఉసురు మీకు తగులుతుంది. ప్రతి నెలా ఇస్తున్న విధంగా మాకు పింఛన్ పంపిణీ చేయండి. అకౌంట్లో డబ్బు వేస్తామని చెబుతుండడం దౌర్భాగ్యం. ప్రతిపక్ష పార్టీలు సైతం ఇంటి వద్దకే లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వాలని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఇలా చేస్తే ఎండలకు మా పరిస్థితి ఏమిటి. మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయండి.

లబ్ధిదారులు రత్నమ్మ, లక్ష్మమ్మ, సిద్ధమ్మ, సుంకర రత్న, నారాయణ

తికమకపడుతున్నాము



ఎవరు వచ్చి పింఛన్ ఇస్తారో అర్థం కావడం లేదు. అసలు పింఛన్ ఇస్తారా లేదా అనేదికూడా డౌట్‌గా ఉంది. అకౌంట్ నుంచి డబ్బు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. సచివాలయ ఉద్యోగులతోనైనా మాకు ఇంటి వద్దే పింఛనివ్వండి. ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి ఈ రెండు నెలలు మాకు పింఛన్ అందించండి. ఆ తర్వాత ఎవరు గెలిచినా ఇంటి వద్దకే పింఛన్ పంపించండి.

హఫీజుల్లా, పింఛన్‌దారుడు

జగన్ ఫొటో తెచ్చిన తంటా.. మీ-సేవ సర్టిఫికెట్లు వృథా

- పంటరుణాల రెన్యువల్ కోసం రైతుల తంటాలు



జగన్ ఫొటో ముద్రించిన మీ-సేవ సర్టిఫికెట్ - వృథాగా వున్న సర్టిఫికెట్లు

బి.కొత్తకోట, మే4: ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి వస్తువు పైనా తన ఫొటో ముద్రించుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మీ-సేవ, గ్రామసచివాలయాల్లో ఉపయోగించే సర్టిఫికెట్ల పైన కూడా ఒకటికి రెండుచోట్ల ముద్రించారు. ఆయా కార్యాలయాల్లో కుల,ఆదాయ సర్టిఫికెట్లు రైతులకు 1బి, అడంగల్ తదితర వాటిని ఈ సర్టిఫికెట్ల పైనే ప్రింటు తీసి ఇచ్చేవారు. ఏటా ఏప్రిల్ నుంచి 3నెలల పాటు మీ-సేవ సర్వీసులకు డిమాండ్ వుండడం వలన నిర్వాహకులు ముందస్తుగా తగిన రుసుము చెల్లించి సర్టిఫికెట్లు తెప్పించుకుని నిల్వ ఉంచుకుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల నేపథ్యంలో జగన్ ఫొటో వున్న వస్తువు ఏదీ వాడరాదని, అసలు కనిపించకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఒకవేళ వాడితే ఉల్లంఘన కిందికి వస్తుందని చెప్పడంతో నిల్వవున్న సర్టిఫికెట్లు ఉపయోగించే వీలు లేకుండా పోయింది. ఫొటోలేని స్టేషనరీకి దరఖాస్తు చేసుకున్నా సకాలంలో అందడంలేదు. గతంలో ఒకరివద్ద నుంచి మరొకరు సర్దుకొని సర్వీసులను అందించేవారు. ఇప్పుడు ఎవరి ఐడీతో వచ్చిన సర్టిఫికెట్లు వారే వినియోగించాల్సి రావడంతో ఆ అవకాశం కూడా మీ-సేవ నిర్వాహకులకు లేకుండా పోయింది. మరో వైపు సచివాలయాల్లోనూ డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడంతో 1బి కోసం వచ్చిన రైతులను సచివాలయ సిబ్బంది వెనక్కు పంపుతున్నారు. దీంతో బ్యాంకుల్లో గడువు లోగా పంట రుణాలను రెన్యువల్ చేసుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ఫొటో వున్న పాపానికి సర్వీసులు చేయలేక, సర్టిఫికెట్లు వృథా అయ్యాయని మీ-సేవ నిర్వాహకులు వాపోతున్నారు.

ఫోన్‌పే చేస్తేనే మద్యం - ఇదేమి చోద్యం

- ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు డిజిటలైజేషన్
- అబ్కారి నిర్ణయంతో మద్యం ప్రియుల ఆందోళన


ఫోన్‌పే చేస్తున్న మద్యంప్రియుడు


వైన్‌షాపుల ముందు ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు

పోరుమామిళ్ల, మే 4: నాలుగేళ్లగా లేని విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టడంతో మద్యం ప్రియులు ఆందోళన చెందుతు న్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ఇంత వరకు నేరుగా డబ్బిచ్చి మద్యం కొనుగోలు చేసిన వారు కొత్తగా అబ్కారీ నిర్ణయంతో నేడు ఫోన్‌పే చేసేందుకు బెంబేలెత్తు తున్నారు. మొదట మద్యం తాగిన వ్యక్తి రెండో పర్యాయం మద్యం కొనుగోలులో ఫోన్‌పే చేయబోతూ మత్తులో ఎంత డబ్బు నొక్కుతున్నా తెలియని దుస్థితి. మద్యం ప్రియులకు అబ్కారీ నిర్ణయం ఊహించని షాక్‌నిచ్చింది. గురువారం నుంచి మద్యం అమ్మకాలు డిజిటలైజేషన్ చేయడంతో ఒక్క సారిగా మద్యంప్రియులు అవాక్కయ్యారు. వైన్‌షాపుల వద్దకు డబ్బుతో వెళ్లిన వారికి ఫోన్‌పే చేస్తేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని చెప్పడంతో ఇదేమి చోద్యం అంటూ ఆందోళన చెందుతున్నారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ప్రభుత్వమే వైన్‌షాపులు ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా నియమించింది. మొన్నటి వరకు డబ్బు చెల్లించి మద్యం తాగేవారు. అది కూడా ఒక్కోసారి డబ్బు మద్యానికి లేకపోతే ఇద్దరు జతగా కలిసి క్వార్టర్ మద్యాన్ని కొనుగోలు చేసేవారు. అలాంటిది ఇప్పుడు ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని ఖరాఖండిగా చెప్పడంతో దిక్కుతోచక ఇదెక్కడి న్యాయం అంటూ శాపనార్థాలు పెడుతున్నారు మద్యం ప్రియులు. కూలి పనిచేసుకునే కొందరి వద్ద ఫోన్‌లే ఉండవు. అలాంటిది ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తామనడం సమంజసంగా లేదంటూ గొడవ పడిన సందర్భాలూ ఉన్నాయి. మద్యానికి బానిసైన వారు ఎలాగైనా మద్యం సేవించాలన్న ఉద్దేశంతో ఫోన్‌పే ఉన్న వారి వద్దకు వెళ్లి ప్రాధేయపడుతూ అయ్యా.. మీరు ఫోన్‌పే చేస్తే మద్యం ఇస్తారు, మీకు డబ్బు చేతికి ఇస్తాం అనడంతో వారు మీకు ఎలామేం కనిపిస్తున్నాం. మద్యంషాపులకు వచ్చి ఫోన్‌పే చేయాలా, ఎవరైనా చూస్తే మమ్మల్ని కూడా మందుబాబులు అనుకోరా అంటున్నారు. దీంతో ఎటూ పాలుపోని మద్యం ప్రియులు తెలిసిన వారి వద్దకు వెళ్లి ప్రాధేయపడి మద్యం దుకాణాల వద్దకు వారిని పిలిపించుకుని ఫోన్‌పే చేయించుకుని మద్యం కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ మంది శ్రామికులు ఎవరైనా ఫోన్‌పే ఉన్నవారు మద్యం షాపుల వద్దకు వస్తారేమోనని కాపుకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వారు తిట్టుకుంటూ వైన్‌షాపుల వద్ద కాపలా కాస్తున్నారు. మరికొందరు ఫోన్‌పే చేస్తాం వందకు ఇంత కమీషన్ ఇస్తావా అంటున్నారని పలువురు మద్యం ప్రియులు వాపోతున్నారు. ఈ విషయమై వైన్‌షాపు నిర్వాహకులను వివరణ కోరగా, డిజిటలైజేషన్ చేశారని, ఫోన్‌పే చేస్తేనే మందు ఇస్తామని నోటీసుబోర్డు ఏర్పాటు చేశారు. కొంత మంది సాధువులు కూడా మద్యానికి అలవాటు పడడంతో ఫోన్‌పే లేక తిట్టుకుంటూ వెళుతున్నారు. దీని వల్ల మద్యం షాపుల వ్యాపారం కూడా 50 శాతానికి తగ్గిందనే చెప్పాలి. ఆర్టీసీ బస్టాండు సమీప ఓ వైన్‌షాపులో రోజూ రూ.2.40 లక్షలు వ్యాపారం జరిగేది. డిజిటలైజేషన్ చేసిన తరువాత సగానికి సగం ఆదాయం తగ్గిపోయిందని అంటున్నారు. మద్యం ప్రియులకు ఈ తిప్పలు ఎన్నాళ్ల ఉంటాయో వేచి చూడాల్సిందే.

ఇదీ సంగతి...

నాయకులే... కూలీలు



రాజంపేట, మే4: రాజంపేట ఎన్నికల ప్రచారాల్లో ఒక తమాషా సంఘటన చోటు చేసుకుంది. ప్రధానంగా ఎన్నికల సమయంలో పక్షం రోజుల ముందు నుంచి గ్రామస్థాయి నేతలచే ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించాలి. పల్లె ప్రాంతాల్లో కూడా అంతే.. ఈ ప్రచారాలకు ఆ ఏరియా నేతలకు ఒక మొత్తం ఇస్తారు. ఆ మొత్తాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కార్యకర్తలకు పంచి రోజూవారికి గిట్టుబా టు ఇచ్చి వారితో ప్రచారం చేయించాలి. అయితే ఒక ఏరియాలో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో నలుగురు నాయకులయ్యారు. ఈ సొమ్మును వారు నలుగురు ఎలా పంచుకోవాలో అర్థం కాలేదు.. అంతే... నలుగురు ఒక చోట కూర్చుని తీర్మానం చేసు కున్నారు... నీకూ పని లే... నాకు పనిలే.... పైనోళ్లు పెద్దగా పైసలిచ్చేది లేదు.. పోలింగ్ తేదీ దగ్గరపడతా ఉంది.. ఒకపనిచేద్దాం.. మన నలుగురు ఇళ్లల్లో ఎంత మంది ఉంటే అంత మంది ఉదయం లేవగానే ప్రచారాలకు వెళదాం.. మనకిచ్చిన సొమ్ములో రోజు కింత దామాషా ప్రకారం పంచుకుందాం... మనం నాయకులం కాదు.. మనమే కూలీలవతారంలో కార్యకర్తలమవుదాం..... అంటూ నాలుగు రోజులుగా వారి ఇంటి సభ్యులను తలా నలుగురిని తీసుకొచ్చి వారిచేత జెండా పట్టించి, కండువా కప్పి ప్రచారం చేయిస్తున్నారు. ఈ విషయం ఆనోటా.. ఈనోటా పడి ఎన్నికలకు ఇచ్చిన సొమ్మును కూలీల రూపంలో నాయకులే తమ కుటుంబ సభ్యులచే ప్రచారం చేయించి పంచుకుంటున్నారని తెలిసి అందరూ ఫక్కుననవ్వుకుంటున్నారు.

ప్రచారానికి కౌంట్ డౌన్ ప్రారంభం


- ఇక 7 రోజులే వ్యవధి

కలికిరి, మే 4: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు తలమునకలుగా ప్రచారంలో వున్న విషయం తెలిసిందే. దీనికి తోడు ఆయా పార్టీలు డీజే సిస్టమ్స్ అమర్చిన ప్రచార రథాలు వీధుల్లో హోరెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు వంటి ప్రచారాలకు కౌంట్ డౌన్ మొదలైంది. బహిరంగ ప్రచారాలు, సభలకు ఇక కేవలం ఏడు రోజులు మాత్రమే వ్యవధి వుంది. ఈ నెల 13న పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. పోలింగ్‌కు 48 గంటల ముందుగా బహిరంగ ప్రచారాన్ని ముగించాల్సి వుంది. ఈ నెల 11వ తేదీ సాయంకాలానికి అన్ని రకాల బహిరంగ సభలు, ప్రసంగాలు, ఊరేగింపులు, మైకులు పెట్టి ప్రచారాలు చేయడం పూర్తిగా నిషిద్ధం. ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రభావితం చేయడానికి బహిరంగ ప్రయత్నాలన్నీ పక్కన పెట్టాల్సిందే. ఒక రోజు ముందుగా ఓటర్లు ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాత్మక ఓటింగ్ చేయడానికి ఈ గడువు విధించినట్లు చెపుతారు.

వేగంలో నత్తేనయం....

ఆగిపోయిన ఫైర్‌స్టేషన్ నిర్మాణ పనులు

- వెక్కిరిస్తున్న శిలాఫలకం
- వర్షం కురిస్తే సిబ్బందికి ఇబ్బందే
- పట్టించుకోని ప్రభుత్వం


ఆగిపోయిన ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు - నాలుగేళ్లుగా వెక్కిరిస్తున్న శిలాఫలకం

జమ్మలమడుగు, మే4: స్థానిక ముద్దనూరు రోడ్డులో ఫైర్‌స్టేషన్ కార్యాలయం ఉంది. పాత భవనాలు పైకప్పు శ్లాబ్ కడ్డీలు బయటపడి వర్షం కురిస్తే అక్కడున్న సిబ్బందికి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో అనేక సమస్యలున్నా పరిష్కారం కాలేదని తెలుస్తోంది. 2021 జనవరిలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శిలాఫలకం వేశారు. ఫైర్‌స్టేషన్ పక్కనే కొత్త భవనాలు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. నాలుగున్నరేళ్లగా దాదాపు రూ.70 లక్షలకు నిర్మాణ పనులు చేపట్టే పనులు జరిగినా పిల్లర్స్ మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డు పక్కన అక్కడ వచ్చి వెళ్లిపోయేవారికి శిలాఫలకం సమాధిరాయిగా వెక్కిరిస్తోంది. అలాగే భవన నిర్మాణం కోసం పిల్లర్స్ వేసి వదిలేశారు. ఇంతవరకు పని పూర్తి చేయాలనిగానీ, ఏ ఒక్కరికీ పట్టలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాలలో జన్మించారని, పులివెందుల తర్వాత జమ్మలమడుగుకు సీఎం ప్రత్యేక నిఘా పెట్టి అభివృద్ధి చేస్తారని అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం నిర్మాణ పనులు ఆగిపోయి ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల నుంచి వర్షాలు కురిస్తే సిబ్బందికి ఇబ్బంది తప్పదని పలువురు వాపోతున్నారు.

వీళ్లకి ఓటేస్తే ఏమి వస్తుంది?





ఇంటిపై కప్పిన ప్లాస్టిక్ టార్పాలిన్ - అస్లాం ఇంటి లోపలి పరిస్థితి

అదే మా ఇల్లు. దగ్గర దగ్గర పదైదు అప్లికేషన్లు నేను ఇచ్చిండాను. ఇంటి కోసం తిరిగాను. ఏదేదో చేస్తే కూడా వైసీపీ గవర్నమెంటు నుంచి నాకు ఒగింత కూడా ఏమీ రాలేదు. మేము ఓటు వేసింది వైసీపీకే. ఇప్పుడు కూడా వైసీపీ వాళ్లు ఓటడిగేకి వస్తుండారు. వీళ్లకి ఓటేస్తే ఏం ప్రయోజనం. ఓటేస్తే మాకేమి వస్తుంది?

ఈ ప్రశ్న వేసింది వైసీపీ నాయకుడే. వైసీపీ రామకుప్పం మండలం ముస్లిం మైనారిటీ యువజన విభాగం అధ్యక్షుడు అస్లాం. రామకుప్పంలోని తన ఇంటి దుస్థితిని చూపిస్తూ ఆవేదనతో ఆయన చేసిన వీడియో వైరల్ అవుతోంది. - రామకుప్పం



● హామీల అమల్లో ఎమ్మెల్యే ఫెయిల్

టెన్‌లో ఫ్లాప్స్

నన్ను గెలిపిస్తే ఎమ్మెల్యే అంటే ఇలా ఉండాలి అన్న విధంగా పేరు తెచ్చుకుంటా.

- అలాగని 2019 ఎన్నికల ప్రచారం సందర్భంగా పలమనేరు ప్రజలకు పది హామీలిచ్చి మరీ వెంకటేగౌడ చెప్పారు. అదీ అప్పటి ప్రతిపక్ష నేత జగన్ ముందే మాట్లాడారు. ఈ ఐదేళ్లలో ఒక్కటీ నెరవేర్చలేదు. ఆ విషయంలో ఎమ్మెల్యేగా ఆయన ఫెయిలయ్యారు.

ఆయనేం చేస్తానన్నారంటే: పలమనేరును మాస్టర్ ప్లాన్ ద్వారా అభివృద్ధి చేస్తా. పట్టణాన్ని ఆనుకుని ఉన్న పెద్దచెరువులో మురుగునీరు చేరకుండా మళ్లిస్తా. ఇంటింటికీ కొళాయి కనెక్షన్ ఇప్పిస్తా. టమోటా రైతులకోసం కోల్డుస్టోరేజి నిర్మిస్తా. టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటుచేసి యువతకు ఉపాధి కల్పిస్తా. మూడు దశాబ్దాలుగా ఉన్న ఏనుగుల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తా.



పంటపొలాల్లో ఏనుగులు (ఫైల్‌ఫొటో)



ఏనుగుల దాడిలో నామరూపాలు లేకుండాపోయిన మామిడిచెట్టు(ఫైల్‌ఫొటో)

పట్టుగూళ్ల ఉత్పత్తి చేస్తున్న పట్టురైతులకు కిలోకు రూ.50 ప్రోత్సాహకంగా ఇప్పిస్తా.. పట్టురీలింగ్ కేంద్రాన్ని పునఃప్రారంభిస్తా. బైరెడ్డిపల్లె వద్ద కైగల్ నది వద్ద రిజర్వాయర్ నిర్మిస్తా. హంద్రీనీవా నీటిని పలమనేరుకు తీసుకొచ్చి తాగు, సాగునీటి సమస్య లేకుండా చేస్తా. పలమనేరు సమీపంలోని కాలువపల్లి వద్ద వైఎస్సార్‌జలాశయానికి అనుబంధంగా గంగన్న శిరస్సుప్రాజెక్టు నిర్మిస్తా. తద్వారా పలమనేరు ప్రజలకు తాగునీటి సమస్యే లేకుండా చేస్తా.

- పలమనేరు



జన చైతన్యం

ఆదివారం 5 మే 2024

సీపీఎస్సా.. అదెంత సేపన్నా. అధికారంలోకి వస్తే వారంలో రద్దు చేసేస్తా.

- విపక్ష నేతగా పాదయాత్ర చేస్తున్న జగన్‌ను ఉద్యోగులు కలిసినప్పుడు ఇచ్చిన హామీ ఇది. ఇలా ప్రతిచోటా దాదాపు 150 సార్లు చెప్పి ఉంటారు.

సీపీఎస్ రద్దు చేయలేం. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడుతుంది. అప్పుడు సరైన అవగాహన లేకుండా చెప్పాం. దానికన్నా మెరుగైన జీపీఎస్ తెస్తాం.

- సీపీఎస్ రద్దు హామీతో గంపగుత్తగా ఉద్యోగుల ఓట్లు వేసుకుని అధికారంలోకి వచ్చాక సీఎం సహా వైసీపీ నేతలు మాట మడతేశారిలా. ఉద్యోగుల్ని మోసం చేశారు.



మాట తప్పేన్ మడమ తిప్పేన్!



● చెప్పడంటే.. చేయడంతే!

● వారంలో సీపీఎస్ రద్దు హామీ.. అవగాహన లేక ఇచ్చారట
● జీపీఎస్ పేరుతో కంటితుడుపు చర్య ● జిల్లాలో 10,435 బాధిత ఉద్యోగులు

టీచర్లందరూ పిల్లలకు వారానికి ఏడు రోజులనే బోధించారు. కానీ, టీచర్లకు మాత్రం సీఎం జగన్ వారానికి ఎన్ని రోజులో చెప్పడం లేదు. సీపీఎస్ రద్దు హామీ నెరవేర్చకుండా, వారమంటే నాలుగేళ్లో అయిదేళ్లో తేల్చకుండా టీచర్లకు, సీపీఎస్ ఉద్యోగులకు కొత్త పాఠాలు నేర్పిస్తున్నారు. హామీలు అమలు చేయకుంటే కాలర్ పట్టుకుని నిలదీయమని ప్రతిపక్ష నేతగా చెప్పిన జగన్.. సీఎం అయ్యాక అవగాహన లేకుండా సీపీఎస్ రద్దు హామీ ఇచ్చామని యూటర్న్ తీసుకున్నారు. ఓపీఎస్ అమలు చేయకపోవడంతో జిల్లాలో 10,435 మంది సీపీఎస్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు నష్టపోయారు. వైసీపీ ప్రభుత్వ తీరును నిరసిస్తూ.. సీపీఎస్ రద్దు కోసం వీరంతా పెద్దఎత్తున ఆందోళనలు చేశారు. అనేక రూపాల్లో నిరసనలు చేసి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఇచ్చిన హామీని పక్కనపెట్టిన జగన్ సర్కారు.. ఉద్యోగులకు ఏమాత్రం ఆమోదయోగ్యం కాని జీపీఎస్ అంటూ కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చింది. ఉద్యోగుల ఆందోళనల్ని తొక్కేయాలని శతవిధాలా ప్రయత్నించినా.. అరెస్టులు చేసినా.. ఉద్యోగులు ఇప్పటికీ ముక్తకంఠంతో నినదిస్తూనే ఉన్నారు.



తగిన మూల్యం చెల్లించక తప్పదు

వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తానన్న సీఎం ఐదేళ్లు పూర్తయినా అమలు చేయకపోవడం అన్యాయం. ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్నా ఇక్కడ హామీ నిలబెట్టుకోకపోవడం దారుణం. సీపీఎస్ రద్దు చేస్తామంటే నమ్మి గత ఎన్నికల్లో ఆయన వెంట నడిచాం. ఇప్పుడు ఆయన తగిన మూల్యం చెల్లించక తప్పదు.

- హేమచంద్రారెడ్డి, ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి, కార్వేటినగరం

అక్కడ రద్దు చేశారుగా?

ఓపీఎస్ పునరుద్ధరణ వల్ల రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడుతుందని.. ఆర్థిక పరిస్థితి మరింతగా దిగజారిపోతుందని వైసీపీ ప్రభుత్వం కొత్త వాదన లేవనెత్తింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దిగజార్చలేమని, సీపీఎస్ రద్దు చేయడం కుదరదని చేతులెత్తేసింది. మరి అదే సమయంలో రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, ఝార్ఖండ్ రాష్ట్రాలు ఎలా రద్దు చేశాయి? కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల్లో ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా ప్రస్తుత ప్రభుత్వాలు సీపీఎస్ రద్దును ఎలా ప్రకటిస్తున్నాయి? అని ఇక్కడి ఉద్యోగులు ప్రశ్నిస్తున్నారు.

ఓపీఎస్ (ఓల్డ్ పెన్షన్ స్కీమ్)

ఉద్యోగి పదవీ విరమణ చేశాక.. చివరి నెలలో ఉన్న వేతనంలో 50 శాతాన్ని సర్వీసు పెన్షన్ కింద ప్రభుత్వం చెల్లించేది. ఒకవేల పెన్షన్‌దారుడు మరణిస్తే అతడి భార్య, ఆ తర్వాత వారిపై ఆధారపడిన దివ్యాంగులైన, పెళ్లికాని పిల్లలకు పెన్షన్ ఇచ్చేవారు.

సీపీఎస్ (కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్)

ఉద్యోగి చందా ఆధారిత స్కీమ్ కింద వారి బేసిక్ పే, డీఏ నుంచి ప్రతి నెలా 10 శాతం చొప్పున కట్ చేస్తారు. దానికి ప్రభుత్వం మరో 10 శాతం జత చేసి ఎన్‌పీఎస్-ఎన్ఎస్‌డీఎల్‌కు బదిలీ చేస్తుంది. సదరు ఉద్యోగి పదవీ విరమన నాటికి రూ.10 లక్షలు ఖాతాలో ఉంటే.. ఆ మొత్తం నుంచి 60 శాతం (రూ.6 లక్షలు) రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కింద చెల్లిస్తారు. మరో 40 శాతం సొమ్మును షేర్ మార్కెట్‌లో కొనసాగిస్తూ.. వచ్చే లాభనష్టాలతో కలిపి ఎంతో కొంత ప్రతి నెలా పెన్షన్ రూపంలో చెల్లిస్తారు. ఇది సామాజిక పెన్షన్ కంటే తక్కువగా వస్తుంది.

జీపీఎస్ (గ్యారెంటీ పెన్షన్ స్కీమ్)

సీపీఎస్‌కు ప్రత్యామ్నాయంగా జీపీఎస్ విధానాన్ని తీసుకొస్తున్నామని వైసీపీ ప్రభుత్వం చెప్పింది. ఈ విధానంలో ఉద్యోగి రిటైర్‌మెంట్ అయ్యాక పెన్షన్‌కు పూర్తి గ్యారెంటీ అని అంకెల గారడీ చేసింది. ఈ లెక్కలన్నీ తప్పుల తడకలే అని ఉద్యోగులు అంటున్నారు. ఇందులో రిటైర్‌మెంట్ అయ్యాక ఎలాంటి బెనిఫిట్స్ ఉండవు.

- చిత్తూరు, ఆంధ్రజ్యోతి

జిల్లా కేంద్రం.. అమాత్యులేరీ?

● మీకు తెలుసా?

జిల్లా కేంద్రమైన చిత్తూరు నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎమ్మెల్యేలుగా గెలిచిన వారిలో ఒక్కరు కూడా మంత్రి కాలేదు. ఈ నియోజకవర్గంలో విజయం సాధించిన వారంతా రెండు సార్లకు మించి ఎమ్మెల్యేగా గెలవలేదు. వీరిలో మాజీ ఎమ్మెల్యే సీకే బాబు మాత్రమే ఒకసారి ఇండిపెండెంట్‌గా, మూడుసార్లు కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. మిగిలిన వారంతా తక్కువసార్లే విజయం సాధించినా.. వారిలో ఎవరికీ మంత్రిపదవి లభించలేదు.

- చిత్తూరు

1999లో ఓటింగ్ యంత్రాలు

● నోట్ దిస్ పాయింట్

ఓటింగ్ యంత్రాలను తొలుత 1999 ఎన్నికల్లో గోవాలో వినియోగించారు. ఓటింగ్ యంత్రాల్లో వీవీ ప్యాట్లను ఏర్పాటు చేయాలని 2013లో సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ మేరకు వీటిని ఏర్పాటు చేశారు.



- చిత్తూరు కలెక్టరేట్

పెనంలో నుంచి పొయ్యిలో పడ్డట్లు



ఓపీఎస్‌ను రద్దు చేయకపోగా, జీపీఎస్ విధానాన్ని తెచ్చారు. దాన్ని మేము వ్యతిరేకించాం. పెనంలో నుంచి పొయ్యిలో పడ్డట్లు.. ప్రభుత్వ కాంట్రిబ్యూషన్‌తో పాటు మాది కూడా ఆపేసి ఆరు నెలలైంది. దీంతో మరింత నష్టం తప్పడం లేదు. నవంబరు నుంచి నా కాంట్రిబ్యూషన్ కట్ అవుతున్నా.. ప్రభుత్వ కాంట్రిబ్యూషన్ జమ చేయడం లేదు. డీఏ అరియర్స్ కూడా రాలేదు.

- సమీర్, ఏపీ సీపీఎస్ ఈఏ సంఘం జిల్లా అధ్యక్షుడు

జీపీఎస్‌ను బలవంతంగా రుద్దుతున్నారు



సీపీఎస్ విధానంతో లక్షలాది మంది ఉద్యోగ, ఉపాధ్యాయులు అభద్రతాభావంతో కొట్టుమిట్టాడుతున్నారు. అకాల మరణం పొందిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబాలు మానసిక, ఆర్థిక సమస్యలు వర్ణనాతీతం. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయకపోగా గ్యారెంటీ లేని పెన్షన్ స్కీమ్‌ను బలవంతంగా రుద్దడం అన్యాయం.

- గణేష్, సీపీఎస్ ఉపాధ్యాయుడు, పూతలపట్టు

ఉద్యోగులకు అండగా నిలవాలి



ప్రభుత్వ ఉద్యోగి, ఉపాధ్యాయుడు తన జీవితంలో యవ్వనం మొత్తం ప్రజల శ్రేయస్సు కోసం శ్రమిస్తాడు. అలాంటి ఉద్యోగికి వద్ధాప్యంలో ప్రభుత్వం నుంచి ఆసరా అత్యవసరం. ఏ ప్రభుత్వ పథకం అందని ప్రభుత్వ ఉద్యోగికి శేష జీవితంలో నూతన పెన్షన్ విధానం ఏ మాత్రం ప్రయోజనకరం కాదు.

- అనిల్‌కుమార్, సీపీఎస్ ఉద్యోగి, వి.కోట

అబద్ధం.. అంతా అబద్ధం

'పాలారు' కోసం పరిపాలనా అనుమతులతో జీవో ఇచ్చింది నిజం. ఆ జీవోలో నిధుల కేటాయింపు చేసిందీ వాస్తవమే. కాకుంటే ఇది జరిగింది ఫిబ్రవరి 23న. ప్రకటించింది 26న. ఎన్నికల షెడ్యూల్ వచ్చింది మార్చి 17న. అదే సమయంలో పాలారు వివాదం కోర్టులో ఉన్నదీ నిజమే. ఇలా సమయం, సందర్భాన్ని చూస్తే ఎన్నికల ముందు ప్రజలను మభ్యపెట్టే అబద్ధపు హామీగా దీనిని చెప్పవచ్చు.

హంద్రీ నీవా గేట్లు ఎత్తింది నిజం. కొద్దిపాటి నీటిని వదిలిందీ వాస్తవమే. ఆపై కాలువ ఎండిందీ కళ్లకు కనిపించే సత్యం. కాకుంటే, కుప్పం నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్యను తీర్చేశానన్నదే పెద్ద అబద్ధం. - కుప్పం

గణేశ్‌పురం పాలారు నదిపై రిజర్వాయర్ నిర్మాణ ప్రతిపాదిత ప్రాంతం ఇదే (ఫైల్ ఫొటో)



హంద్రీనీవా మాయ!

ముందుగా చెప్పినట్లే హంద్రీనీవా కాలువను పూర్తి చేశాను. కృష్ణాజలాలను ఈ కాలువ ద్వారా తీసుకొచ్చి కుప్పం నియోజకవర్గం నీటి కష్టం తీర్చాను

- మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా ఇటీవల సీఎం జగన్ చేసిన ప్రకటన ఇది.



రామకుప్పం సమీపంలో చుక్కనీళ్లు లేని హంద్రీ-నీవా కాలువ

నిజం: కుప్పం హంద్రీనీవా కాలువలో చుక్క నీళ్లు లేవు. సీఎం జగన్ చెప్పినట్లు కాలువలోకి నీటి విడుదల నాటకం ఆడారు కానీ, సక్సెస్ కాలేదు. కనీసం నాలుగైదు కిలోమీటర్ల మేర కూడా ఆ నీళ్లు ప్రవహించకుండానే ఎండిపోయాయి. కుప్పంలో కరువు విలయతాండవం చేస్తోంది. ఎన్నికల్లో లబ్ధి పొందడానికి కొద్దిపాటి నీటిని తీసుకొచ్చి.. కాలువకు అడ్డంగా కట్టలు కట్టి.. నిల్వ చేసి.. సెటప్ చేసిన గేట్లు ఎత్తి నీటిని విడుదల చేస్తున్నట్లు నాటకం ఆడారు. ఒక రోజుకు నాటకాన్ని బాగానే రక్తి కట్టించినా.. మరునాటికల్లా బండారం బయటపడిపోయింది. హంద్రీనీవా కాలువకు నీటి విడుదల అనేది జగన్నాటకమని లోకమంతా స్పష్టంగా తెలిసినా సరే, జగన్ ఒప్పుకోవడంలేదు. అందుకే.. మ్యానిఫెస్టో విడుదల సందర్భంగా హంద్రీనీవా కాలువకు నీటిని విడుదల చేసి హామీని నెరవేర్చినట్లు అబద్ధం అలవోకగా చెప్పేశారు. **కుప్పం**



తమిళనాడు రాష్ట్రం తిరుపత్తూరు కలెక్టరేట్ వద్ద రైతుల ధర్నా (ఫైల్ ఫొటో)

'పాలారు' నీళ్లు పారిస్తాం!

● కోర్టు పరిధిలోని అంశంపై పరిపాలనా అనుమతులు
● పదవీ కాలం చివర్లో జీవో జారీ
● పొరుగు రాష్ట్రాలతో అనవసర చిచ్చు

హంద్రీ నీవా ద్వారా కృష్ణా జలాలు తెచ్చేశాం. ఇక పాలారు ప్రాజెక్టు పెండింగులో ఉంది. దీనిన చిన్న రిజర్వాయరుగా 0.2 టీఎంసీ కెపాసిటీతో రూ.215 కోట్లతో నిర్మించేస్తాం. ఇప్పటికే మన ప్రభుత్వం పరిపాలనా అనుమతులు ఇచ్చేసింది.

- ఈ ఏడాది ఫిబ్రవరి 26వ తేదీన కుప్పం పర్యటనకు వచ్చిన సీఎం జగన్ శాంతిపురం మండలంలో జరిగిన సభలో ఇచ్చిన హామీ ఇది.

పాలారు అనేది బహుళ ప్రాజెక్టుల నది. ఇది 1982లో కుదిరిన మద్రాసు-మైసూరు ఒప్పందంలో పేర్కొన్న అంతర్రాష్ట్ర నదులలో ఒకటి. 1892 నాటి అపస్ట్రీమ్ స్టేట్స్ అగ్రిమెంట్ ప్రకారం దిగువ రాష్ట్రాల ముందస్తు అనుమతి లేకుండా అంతర్రాష్ట్ర నదులపై డ్యామ్‌ల నిర్మాణం లేదా నీటిని మళ్లించడానికి, నిల్వ చేయడానికి ఎటువంటి నిర్మాణాలు చేపట్టకూడదు. ఇప్పటికే న్యాయస్థానాలలో ఈ పాలారు ప్రాజెక్టు వివాదంపై ఆంధ్ర-తమిళనాడు మధ్య కేసు నడుస్తోంది.

- జగన్ ప్రకటన చూసిన తర్వాత అదే ఫిబ్రవరి 27వ తేదీన తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వ నీటిపారుదల శాఖమంత్రి దురై మురుగన్ చేసిన విస్పష్ట ప్రకటన ఇది.

ఈ రెండు ప్రకటనలను గమనించినవారికి ఎవరికైనా పాలారు ప్రాజెక్టు నిర్మాణంపై జగన్ అబద్ధపు ప్రకటన చేశారని ఇట్టే అర్థమైపోతుంది. ఆయన ప్రభుత్వం పరిపాలనా అనుమతులు అదే ఫిబ్రవరి నెల 23వ తేదీన విడుదల చేసింది నిజమే. అదే ఫిబ్రవరి నెల 29వ తేదీన సంబంధిత జీవోను ప్రభుత్వం బహిరంగ పరిచింది కూడా. కానీ కోర్టులో వివాదం నడుస్తున్నప్పుడు ఒక రాష్ట్ర ప్రభుత్వం పొరుగు రాష్ట్రాన్ని కనీసం సంప్రదించకుండా ఇలా ఏకపక్షంగా అనుమతులు ఎలా మంజూరు చేసిందన్నది ప్రశ్న. ఇలా అబద్ధపు హామీ ఇవ్వడమేకాక, దీనిని సమర్థించుకోవడానికి ఇలా చెల్లని జీవోలు విడుదల చేయడం కూడా జగన్‌కే చెల్లింది. మొత్తం రూ.214,81,00,000 గణేశ్‌పురం వద్ద పాలారు ప్రాజెక్టు నిర్మాణానికి పరిపాలనా అనుమతులు ఇస్తున్న జీవోలో ఏ పనికి ఎంతెంత నిధులు కేటాయిస్తున్నది కూడా స్పష్టంగా పేర్కొన్నారు. ఈ జీవో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయింది. దీంతో తమిళనాడు రాష్ట్రం భగ్గుమంది. తిరుపత్తూరు కలెక్టరేట్ ఎదుట రైతులు, పాలారు ప్రాజెక్టుకు వ్యతిరేకంగా మార్చి 1న ధర్నాకు దిగారు. కాగా, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజలను ఇటువంటి హామీలు, ఉత్తుత్తి ప్రారంభోత్సవాలతో మభ్యపెట్టడం జగన్‌కు కొత్తకాదు. కాకుంటే పాలారు విషయం పక్క రాష్ట్రాలకు సంబంధించింది. దీంతో ఈ అంశం అంతర్రాష్ట్ర వివాదంగా మారిందంతే.

ఇదీ పాలారు కథ

కర్ణాటకలో ప్రారంభమయ్యే పాలారు నది, ఏపీ మీదుగా తమిళనాడుకు ప్రవహిస్తుంది. వర్షాకాలమప్పుడే జలాలు కనిపిస్తాయి. ఈ సమయంలో నీటిని నిల్వ ఉంచుకోవడానికి 2007లో అప్పటి సీఎం వైఎస్.రాజశేఖర్‌రెడ్డి, కుప్పం మండలం గణేశ్‌పురం వద్ద పాలారునదిపై రిజర్వాయర్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దీనిపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టు గుమ్మం తొక్కింది. ఈ కేసు ఇప్పటికీ కోర్టులో నడుస్తోంది. దీంతో ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలేవీ ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేయలేదు.

ఇదంతా కుప్పం ప్రజలమీద ప్రేమేనా?:

ఇవన్నీ తెలిసినా సీఎం జగన్ ఈ జీవో ఎందుకు ఇచ్చినట్లు? ఇది అందరికీ వచ్చే ప్రశ్న. దీనికి జవాబు ఎన్నికల ముందు కుప్పం ప్రజలను మభ్యపెట్టడమే. పాలారు ప్రాజెక్టుతో తాను ప్రజలను ఉద్ధరిస్తున్నట్లు అనిపించాలి. మళ్లీ ఆ నిర్మాణంపై తాను ఇచ్చిన హామీ అమలు కాకుండా అడ్డుకుంటున్నదని నెపాన్ని తమిళనాడుపై తోసేయాలి. ఇరుగుపొరుగుగా ఉండి ఒకరితో ఒకరుగా సంబంధబాంధవ్యాలు కలిగివున్న ఇరు రాష్ట్ర ప్రజల మధ్య చిచ్చు పెట్టాలి. తాను మాత్రం అపర భగీరథుడిగా పేరు కొట్టేయాలి. ఈమధ్యలో కుప్పం ఓట్లు కొల్లగొట్టాలి. ఈ ప్లాన్‌తోనే పాలారు నాటకం ఆడారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.


నిరుపయోగంగా మారిన పైపులైను

నినువీడని నీడను నేను...

అమ్మో.. ఫోన్ కాల్




మైదుకూరు, మే 4: ఎన్నికల ప్రచారంతో చేతిలో ఫోన్‌తో చికాకే. చీటికి మాటికి రాజకీయ నేతలు, పోటీలో ఉన్న అభ్యర్థుల ఫోన్ కాల్స్, రికార్డెడ్ వాయిస్‌తో విసిగిస్తున్నారు. ఎన్నికల్లో సామాజిక మాధ్యమాల ద్వారా ప్రధాన పార్టీల అభ్యర్థులు, స్వతంత్ర అభ్యర్థుల ప్రచారం కూడా వస్తోంది. ఉదయం నుంచీ రాత్రి వరకు సెల్ ఫోన్లలో వాయిస్ కాల్స్ ద్వారా ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నేను ఫలానా పార్టీ అభ్యర్థిని, నా ఎన్నికల గుర్తు ఫలానా అని చెబుతున్నారు. మీకు అందుబాటులో ఉండి సేవలు అందిస్తా.. మీ ఓటు వేసి నన్ను గెలిపించండంటూకొన్ని, మ్యానిఫెస్టోలతో కొన్ని, కులసంఘాలతో మరి కొన్ని ఫోన్లు వస్తున్నాయి. వీటన్నింటికీ తోడుగా మీ నియోజకవర్గంలో ఓటు ఏవరికి వేస్తున్నా రు అంటూ వాయిస్‌కాల్స్ వస్తున్నాయి. చాలా బిజిగా ఉన్నప్పుడూ ఈ ఫోన్స్ వస్తే ఇక అంతే సంగతులు

గుర్తుంచుకో....

బీప్ శబ్దం గమనించాలి

ఓటు దుర్వినియోగం కాకుండా జాగ్రత్తలు పాటించాలి



కడప (ఎర్రముక్కపల్లె), మే 4: ఓటర్లు పోలింగ్‌బూత్‌లో ఈవీఎం బటన్ నొక్కి బీప్ మనివచ్చే శబ్దం గమనించాలి. శబ్ధం రాకుంటే ఓటు దుర్వినియోగమైనట్లు బావించాలి. ఓటర్లు ఈవీఎం శబ్ధంపై దృష్టి కేంద్రీకరించాలి. అనుమానం ఉంటే అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి. పోలింగ్‌బూత్‌లో ఉండే ముగ్గురు అధికారుల్లో మొదటి అధికారి మన వివరాలు పరిశీలించి ఒక స్లిప్ ఇస్తారు. రెండో అధికారి ఓటరు సంతకం తీసుకుంటారు. మూడో అధికారి ఓటరు చేతివేలికి ఇంకు మార్కు వేస్తారు. ఈ అధికారి వద్దే ఈవీఎం మాస్టర్ కంట్రోల్ యూనిట్ ఉంటుంది. అది నొక్కినప్పుడే ఈవీఎం యాక్టివేట్ అవుతుం ది. వెంటనే పక్కనే ఉన్న చార్ట్‌లో అభ్యర్థి పేరు, పార్టీ వివరాలు కనిపిస్తాయి. అప్పుడు ఓటరు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. బటన్ నొక్కినప్పుడు శబ్ధం రాకపోతే ఓటు పడలేదని అర్థం. ఈవీఎం మానిటర్ కంట్రోల్ యూనిట్ యాక్టివేట్ చేయలేదని అర్థం చేసుకోవాలి. ఇది కూడా రిగ్గింగ్‌లో ఒక భాగమే. వృద్ధులు, కొత్త ఓటర్లు ఇది గమనించకుండా పోలిగ్‌బూత్ నుంచి వెళతారు. తరువాత బూత్‌లో ఉన్న వారు మన ఓటును దుర్వినియోగం చేస్తారు. ఓటు వేయడం మన హక్కు. దానిని జాగ్రత్తగా నిర్వర్తించాలి. ఏమైనా తేడా గుర్తిస్తే మాక్‌పోల్ స్లిప్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలి.


గండికోటలో ఆగిపోయిన రోప్‌వే పనులు

ఊపిరి పోసిన నియోజకవర్గంపైనా

నిర్లక్ష్యమేల?

- ‘ఒబెరాయ్’ హోటల్ ఏమైంది సారూ...?
- పర్యాటక ప్రాంతంలో సమస్యల తిష్ట
- ఐదేళ్లుగా పట్టించుకోని వైసీపీ
- ఓట్ల కోసం మళ్లీ మోసపుచ్చే యత్నం
- జగనా... ! ఇదేనా గండికోట అభివృద్ధి

జమ్మలమడుగు, మే 4: బాహ్య ప్రపంచంలోకి అడుగిడిన జగన్‌కు ఊపిరి ఊదిన నియోజకవర్గం అభివృద్ధిపై కూడా నిర్లక్ష్యమేనా అంటూ పలువురు పర్యాటకులు, స్థానికులు ముఖ్యమంత్రి జగన్ తీరుపై మండిపడుతున్నారు. రాజులేలిన గండికోట చారిత్రాత్మక ప్రదేశం. ఎంతో అభివృద్ధి చెందాల్సిన ప్రాంతంలో జగన్ మార్కు అభివృద్ధి జరిగిందని పలువురు ఎద్దేవా చేస్తున్నారు. జగన్ మార్క్ అభివృద్ధి అంటే సమస్యల వలయంలో చిక్కుకోవడమేనని విశ్లేషకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పేరుగాంచిన ఒబెరాయ్ హోటల్‌ను గండికోటలో ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటిస్తూ శంకుస్థాపన చేసినా పనులు ముందుకు సాగకపోవడానికి గల కారణాలు ఎవరికీ అంతుచిక్కడంలేదు. ఇదేనా గండికోట అభివృద్ధి అంటే పలువురు జగన్‌తీరును విమర్శిస్తున్నారు. వివరాల్లోకెళితే....

ఎంతో చారిత్రాత్మక ప్రదేశం గండికోట. గండికోటను అభివృద్ధి చేపట్టాలనే తలంపుతో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గండికోట ఉత్సవాలు నిర్వహించడం పలు అభివృద్ధి పనులు చేపట్టారు. అయితే ఆయన కుమారుడిగా ఆయన చేయగా పూర్తి కాని పనులను ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ పూర్తి చేయకపోగా వాటిపై నిర్లక్ష్యం వహించారు. ఫలితంగా పర్యాటక ప్రాంతంలో సమస్యలు తిష్టవేసి ఉన్నాయి. 2017లో టీడీపీ ప్రభుత్వం గండికోట ప్రాంతంలో రోడ్లు, అభివృద్ధి చేసి గండికోట ఉత్సవాలు నిర్వహించారు. లోయ పక్కన దాదాపు రూ.7 కోట్లతో రోప్‌వే నిర్మించేందుకు అప్పటి మంత్రి చదిపిరాళ్ల ఆదినారాయణరెడ్డి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. తర్వాత కొంతవరకు పనులు జరిగి పిల్లర్స్ వరకు వచ్చేలోపు ప్రభుత్వం మారిపోయింది. అనంతరం వచ్చిన వైసీపీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఏరోజూ అభివృద్ధి చేయాలని ఆలోచన వారికి లేకపోవడం దారుణంగా ఉందని ప్రజలు వాపోతున్నారు. జమ్మలమడుగులో ముఖ్యమంత్రి జగన్ సభ ఏర్పాటు చేసి పులివెందుల తర్వాత తనకు జమ్మలమడుగు అని అభివృద్ధి చేస్తానని చెప్పి ఒక్క ఛాన్స్ అంటూ అధికారం చేపట్టాక ఐదేళ్లు దాటుతున్నా ఒబేరాయ్ హోటల్ పేరుతో శంకుస్థాపన మాత్రం చేశారు. గండికోట పరిసర ప్రాంతాల్లో నీటి సమస్యలున్నాయి. గ్రామ శివార్లలో మంచి నీటి ట్యాంకు ఉన్నా నిరుపయోగంగా మారిందని స్థానికులు వాపోతున్నారు. కోట ప్రాంతం నుంచి బయటకు వచ్చి గండికోట కొట్టాలపల్లె వెళ్లే దారిలో కిలోమీటరు దూరం వెళ్లి నీళ్లు తెచ్చుకుంటున్నట్లు సర్పంచ్ గురుఈశ్వర్ తెలిపారు. నీటి సమస్యపై ప్రస్తుత కలెక్టర్ విజయరామరాజుకు రెండేళ్లగా తెలియజేస్తున్నా సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన వివరించారు. కోట పరిసర ప్రాంతాల్లో కాలం చెల్లిన విద్యుత్తు స్తంభాలు ఉన్నాయని, వాటి స్థానంలో కొత్తవి మార్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. కోట అభివృద్ధి కోసం ఎక్కడైనా సమస్యలున్నచోట మరమ్మతు చేయడానికి పట్టించుకోవడంలేదని ఐదేళ్ల వైసీపీ పాలనలో గండికోట ప్రాంతం నిర్లక్ష్యానికి గురైందని వాపోతున్నారు. అయితే ప్రస్తుతం ఎన్నికలు రావడంతో మళ్లీ ఏదో విధంగా మాయమాటలు చెప్పి ఓట్లు దండుకోవడమే లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నారని, అలాంటి ఆటలు సాగవని విశ్లేషకులు వివరిస్తున్నా రు. ప్రస్తుతం వైపీకి ఆదరణ లేదని, పర్యాటక కేంద్రంలోని కొందరు ప్రజలు తెలిపారు. కోట ప్రాంగణం ఎదురుగా కత్తుల కోనేరు ఎండిపోయే దిశకు చేరుకుంది. చుట్టూ గోడలు కొన్ని చోట్ల పడిపోయాయని, చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ధాన్యాగారం ఎదురుగా లోయ ప్రాంతం వరకు మంచినీటి ఇబ్బందులున్నాయి. పర్యాటక ప్రాంతానికి వచ్చేవారు వెంట మంచినీటి క్యాన్లు ఎత్తుకుని రావాల్సి వస్తోంది. లేనిచో గండికోటలో కూల్‌డ్రింక్ షాపుల్లో నీళ్ల కొనుగోలు చేసి పర్యాటకులు దాహం తీర్చుకుంటున్నారు.


అధ్వానంగా బోటుకు వెళ్లే దారి




ఎండిపోయే దిశగా కోనేరు

పండుటాకులే పావులుగా ‘జగన్నాటకం’

- విపక్షాలపై పగ.. పండుటాకులకు సెగ
- ఇంటింటా పింఛన్ల పంపిణీకి సర్కారు మోకాలడ్డు
- అవ్వాతాతలు బ్యాంకుల్లో బాధలు పడేలా చేయాలనే...!


బ్యాంకుల వద్ద పడిగాపులు కాస్తున్న పింఛన్ దారులు

సుండుపల్లె, మే4: పండుటాకులే పావులుగా వైసీపీ సర్కారు ‘జగన్నాటకం’ ఆడిస్తోంది. ఇంటి వద్దకు వచ్చి పించన్లు ఇవ్వనియకుండా అడ్డుకోవడంతో వృద్ధులకు వైసీపీ సర్కారు కుయుక్తులు తేటతెల్లం అవుతున్నాయి. ఒకటి, రెండు కిలో మీటర్ల దూరంలో ఉంటే సచివాలయాలకు పోలేని వృద్ధులు పది నుంచి 20 కిలో మీటర్ల దూరంలో ఉండే బ్యాంకులకు ఎలా వెళ్లగలరని పలువురు వృద్ధులు ప్రశ్నిస్తున్నారు. అధికార పార్టీ కుయుక్తులతో ముందెన్నడూ లేని బాధలు పడుతున్నారు. ఇళ్లకే వచ్చి పింఛను ఇచ్చే వీలున్నా ప్రభుత్వం బ్యాంకులు, సచివాలయాల చుట్టూ తిప్పించేందుకు కుట్ర పన్నింది. విపక్షాల తీరువల్లే ఇబ్బందులొచ్చాయని నమ్మించేందుకు శతవిధాలా యత్నిస్తోంది. ఇదంతా జగన్ ఆడిస్తున్న నాటకమేనని పండులాకులు ఇప్పటికే గుర్తించారు. సుండుపల్లె మండల వ్యాప్తంగా 1909 మంది పలు రకాల పించన్లు తీసుకునే లబ్ధిదారులున్నారు. ఎన్నికల సమయంలో మాకే ఎందుకు ఇన్ని కష్టాలని వాపోతున్నారు. పించను సొమ్ము కోసం ఈ ఎండలో ఎక్కడెక్కడకు తిరగాలోనని ఆందోళన చెందుతున్నారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఉన్నతాధికారుల తీరు అంతా జగన్నాటకంగానే కనిపిస్తోంది. గత నెలలో మండుటెండలో పించన్లు అందుకోవడానికి సచివాలయానికి వెళ్లి పదుల సంఖ్యలో వృద్ధులు ప్రాణాలు కోల్పోయారు. ఆ అనుభవం నుంచి గుణపాఠం నేర్వాల్సింది పోయి అంతకు మించి ఇబ్బదులకు గురిచేసేలా నిర్ణయం తీసుకున్నారు. పాలక పక్షానికి కొమ్ము కాసే ఉన్నతాధికారులు, ఈ పింఛన్ల పంపిణీ విధానం వెనుక వైసీపీ కుట్రలు, కుతంత్రాలు బాహాటంగానే కనిపిస్తున్నా.. వాటిని విపక్షాలపైనే రుద్దుతూ రాజకీయంగా లబ్ధిపొందాలని చూస్తున్నారు.

సాంకేతిక చిక్కులు అదనం

బ్యాంకుల్లో ఖాతాలున్నా చాలా కాలంగా లావాదేవీలు నిర్వహించకపోవడంతో ఆ ఖాతాలు స్తంభించి ఉంటాయి. మొదట వాటిని రెగ్యులరైజ్ చేయించాలి. ఇందుకు ఆధార్, అడ్రస్, పాన్‌కార్డు తదితరాలు సమర్పించి ఈకెవైసీ చేయించుకోవాలి. దీనికంతా మరో నాలుగు రోజుల వరకూ పట్టవచ్చు. ఇంత జరిగినా చివరకు వాటిలో నగదు జమ అవుతుందా లేదోనని లబ్ధిదారులు భయపడుతున్నారు. ఆధార్‌తో అనుసంధానం చేయని ఖాతాలు చాలా వరకు ఉన్నాయి. అవ్వాతాతల దగ్గర పాన్ కార్డులు ఎలా ఉంటాయని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎక్కువ మంది దగ్గర ఏటీఎం ఉండడం లేదు. వీరంతా బ్యాంకుకు వెళ్లి ఫారం నింపి ఈకేవైసీ చేయించుకోవాల్సి ఉంటుంది. ఏజెన్సీలో రోజంతా బ్యాంకుల దగ్గర పడిగాపులు కాసే గానీ సొమ్ము చేతికి అందే పరిస్థితి లేదు. మండుటెండల్లో ఇలా ఇబ్బందులకు గురిచేయడం తగదని లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

మా శాపం తగులుతుంది జగన్



మమ్మల్ని బ్యాంకుల వద్దకు తిప్పితే మా ఉసురు మీకు తగులుతుంది. ప్రతి నెలా ఇస్తున్న విధంగా మాకు పింఛన్ పంపిణీ చేయండి. అకౌంట్లో డబ్బు వేస్తామని చెబుతుండడం దౌర్భాగ్యం. ప్రతిపక్ష పార్టీలు సైతం ఇంటి వద్దకే లబ్ధిదారులకు పింఛన్ ఇవ్వాలని చెబుతున్నారు. ఎన్నికల సమయంలో ఇలా చేస్తే ఎండలకు మా పరిస్థితి ఏమిటి. మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి ఇంటి వద్దకే పింఛన్ పంపిణీ చేయండి.

లబ్ధిదారులు రత్నమ్మ, లక్ష్మమ్మ, సిద్దమ్మ, సుంకర రత్న, నారాయణ

తికమకపడుతున్నాము



ఎవరు వచ్చి పింఛన్ ఇస్తారో అర్థం కావడం లేదు. అసలు పింఛన్ ఇస్తారా లేదా అనేదికూడా డౌట్‌గా ఉంది. అకౌంట్ నుంచి డబ్బు తీసుకోవాలంటే ఇబ్బందిగా ఉంది. సచివాలయ ఉద్యోగులతోనైనా మాకు ఇంటి వద్దే పించనివ్వండి. ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి ఈ రెండు నెలలు మాకు పింఛన్ అందించండి. ఆ తర్వాత ఎవరు గెలిచినా ఇంటి వద్దకే పింఛన్ పంపించండి.

హఫీజుల్లా, పింఛన్‌దారుడు

ఇదీ సంగతి...

నాయకులే... కూలీలు



రాజంపేట, మే4: రాజంపేట ఎన్నికల ప్రచారాల్లో ఒక తమాషా సంఘటన చోటు చేసుకుంది. ప్రధానంగా ఎన్నికల సమయంలో పక్షం రోజుల ముందు నుంచి గ్రామస్థాయి నేతలచే ఆయా వార్డుల్లో ప్రచారం నిర్వహించాలి. పల్లె ప్రాంతాల్లో కూడా అంతే.. ఈ ప్రచారాలకు ఆ ఏరియా నేతలకు ఒక మొత్తం ఇస్తారు. ఆ మొత్తాన్ని ఆ ప్రాంతంలో ఉన్న కార్యకర్తలకు పంచి రోజూవారికి గిట్టుబా టు ఇచ్చి వారితో ప్రచారం చేయించాలి. అయితే ఒక ఏరియాలో ఒక్కసారిగా ఆ ప్రాంతంలో నలుగురు నాయకులయ్యారు. ఈ సొమ్మును వారు నలుగురు ఎలా పంచుకోవాలో అర్థం కాలేదు.. అంతే... నలుగురు ఒక చోట కూర్చుని తీర్మానం చేసు కున్నారు... నీకూ పనిలే... నాకు పనిలే.... పైనోళ్లు పెద్దగా పైసలిచ్చేది లేదు.. పోలింగ్ తేదీ దగ్గరపడతా ఉంది.. ఒకపనిచేద్దాం.. మన నలుగురు ఇళ్లల్లో ఎంత మంది ఉంటే అంత మంది ఉదయం లేవగానే ప్రచారాలకు వెళదాం.. మనకిచ్చిన సొమ్ములో రోజు కింత దామాషా ప్రకారం పంచుకుందాం... మనం నాయకులం కాదు.. మనమే కూలీలవతారంలో కార్యకర్తలమవుదాం..... అంటూ నాలుగు రోజులుగా వారి ఇంటి సభ్యులను తలా నలుగురిని తీసుకొచ్చి వారిచేత జెండా పట్టించి, కండువా కప్పి ప్రచారం చేయిస్తున్నారు. ఈ విషయం ఆనోటా.. ఈనోటా పడి ఎన్నికలకు ఇచ్చిన సొమ్మును కూలీల రూపంలో నాయకులే తమ కుటుంబ సభ్యులచే ప్రచారం చేయించి పంచుకుంటున్నారని తెలిసి అందరూ ఫక్కుననవ్వుకుంటున్నారు.

ప్రచారానికి కౌంట్ డౌన్ ప్రారంభం

- ఇక 7 రోజులే వ్యవధి

కలికిరి, మే 4: ఎన్నికల్లో పోటీ చేస్తున్న అన్ని పార్టీల అభ్యర్థులు తలమునకలుగా ప్రచారంలో వున్న విషయం తెలిసిందే. దీనికి తోడు ఆయా పార్టీలు డీజే సిస్టమ్స్ అమర్చిన ప్రచార రథాలు వీధుల్లో హోరెత్తిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇటు వంటి ప్రచారాలకు కౌంట్ డౌన్ మొదలైంది. బహిరంగ ప్రచారాలు, సభలకు ఇక కేవలం ఏడు రోజులు మాత్రమే వ్యవధి వుంది. ఈ నెల 13న పోలింగ్ జరుగనున్న విషయం తెలిసిందే. పోలింగ్‌కు 48 గంటల ముందుగా బహిరంగ ప్రచారాన్ని ముగించాల్సి వుంది. ఈ నెల 11వ తేదీ సాయంకాలానికి అన్ని రకాల బహిరంగ సభలు, ప్రసంగాలు, ఊరేగింపులు, మైకులు పెట్టి ప్రచారాలు చేయడం పూర్తిగా నిషిద్ధం. ఓటర్లను ఆకర్షించడానికి లేదా ప్రభావితం చేయడానికి బహిరంగ ప్రయత్నాలన్నీ పక్కన పెట్టాల్సిందే. ఒక రోజు ముందుగా ఓటర్లు ప్రశాంతంగా ఆలోచించి నిర్ణయాత్మక ఓటింగ్ చేయడానికి ఈ గడువు విధించినట్లు చెపుతారు.

జగన్ ఫొటో తెచ్చిన తంటా..
మీ-సేవ సర్టిఫికెట్లు వృథా

- పంటరుణాల రెన్యువల్ కోసం రైతుల తంటాలు



జగన్ ఫొటో ముద్రించిన మీ-సేవ సర్టిఫికెట్ - వృథాగా వున్న సర్టిఫికెట్లు

బి.కొత్తకోట, మే4: ప్రభుత్వానికి సంబంధించిన ప్రతి వస్తువు పైనా తన ఫొటో ముద్రించుకునే ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి మీ-సేవ, గ్రామసచివాలయాల్లో ఉపయోగించే సర్టిఫికెట్ల పైన కూడా ఒకటికి రెండుచోట్ల ముద్రించారు. ఆయా కార్యాలయాల్లో కుల,ఆదాయ సర్టిఫికెట్లు రైతులకు 1బి, అడంగల్ తదితర వాటిని ఈ సర్టిఫికెట్ల పైనే ప్రింటు తీసి ఇచ్చేవారు. ఏటా ఏప్రిల్ నుంచి 3నెలల పాటు మీ-సేవ సర్వీసులకు డిమాండ్ వుండడం వలన నిర్వాహకులు ముందస్తుగా తగిన రుసుము చెల్లించి సర్టిఫికెట్లు తెప్పించుకుని నిల్వ ఉంచుకుంటారు. అయితే ఈ ఏడాది ఎన్నికల నేపథ్యంలో జగన్ ఫొటో వున్న వస్తువు ఏదీ వాడరాదని, అసలు కనిపించకూడదని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఒకవేళ వాడితే ఉల్లంఘన కిందికి వస్తుందని చెప్పడంతో నిల్వవున్న సర్టిఫికెట్లు ఉపయోగించే వీలు లేకుండా పోయింది. ఫొటోలేని స్టేషనరీకి దరఖాస్తు చేసుకున్నా సకాలంలో అందడంలేదు. గతంలో ఒకరివద్ద నుంచి మరొకరు సర్దుకొని సర్వీసులను అందించేవారు. ఇప్పుడు ఎవరి ఐడీతో వచ్చిన సర్టిఫికెట్లు వారే వినియోగించాల్సి రావడంతో ఆ అవకాశం కూడా మీ-సేవ నిర్వాహకులకు లేకుండా పోయింది. మరో వైపు సచివాలయాల్లోనూ డిమాండ్‌కు తగ్గట్టు సరఫరా లేకపోవడంతో 1బి కోసం వచ్చిన రైతులను సచివాలయ సిబ్బంది వెనక్కు పంపుతున్నారు. దీంతో బ్యాంకుల్లో గడువు లోగా పంట రుణాలను రెన్యువల్ చేసుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. జగన్ ఫొటో వున్న పాపానికి సర్వీసులు చేయలేక, సర్టిఫికెట్లు వృథా అయ్యాయని మీ-సేవ నిర్వాహకులు వాపోతున్నారు.

ఫోన్‌పే చేస్తేనే మద్యం - ఇదేమి చోద్యం

- ఉదయం 11 నుంచి సాయంత్రం 6 వరకు డిజిటలైజేషన్
- అబ్కారి నిర్ణయంతో మద్యం ప్రియుల ఆందోళన


ఫోన్‌పే చేస్తున్న మద్యంప్రియుడు



వైన్‌షాపుల ముందు ఏర్పాటు చేసిన నోటీసు బోర్డు

పోరుమామిళ్ల, మే 4: నాలుగేళ్లగా లేని విధానాన్ని కొత్తగా ప్రవేశ పెట్టడంతో మద్యం ప్రియులు ఆందోళన చెందుతు న్నారు. వైసీపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచీ ఇంత వరకు నేరుగా డబ్బిచ్చి మద్యం కొనుగోలు చేసిన వారు కొత్తగా అబ్కారీ నిర్ణయంతో నేడు ఫోన్‌పే చేసేందుకు బెంబేలెత్తు తున్నారు. మొదట మద్యం తాగిన వ్యక్తి రెండో పర్యాయం మద్యం కొనుగోలులో ఫోన్‌పే చేయబోతూ మత్తులో ఎంత డబ్బు నొక్కుతున్నా తెలియని దుస్థితి. మద్యం ప్రియులకు అబ్కారీ నిర్ణయం ఊహించని షాక్‌నిచ్చింది. గురువారం నుంచి మద్యం అమ్మకాలు డిజిటలైజేషన్ చేయడంతో ఒక్క సారిగా మద్యంప్రియులు అవాక్కయ్యారు. వైన్‌షాపుల వద్దకు డబ్బుతో వెళ్లిన వారికి ఫోన్‌పే చేస్తేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని చెప్పడంతో ఇదేమి చోద్యం అంటూ ఆందోళన చెందుతున్నారు. పోరుమామిళ్ల సర్కిల్ పరిధిలో ప్రభుత్వమే వైన్‌షాపులు ఏర్పాటు చేసి సిబ్బందిని కూడా నియమించింది. మొన్నటి వరకు డబ్బు చెల్లించి మద్యం తాగేవారు. అది కూడా ఒక్కోసారి డబ్బు మద్యానికి లేకపోతే ఇద్దరు జతగా కలిసి క్వార్టర్ మద్యాన్ని కొనుగోలు చేసేవారు. అలాంటిది ఇప్పుడు ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తాం, లేదంటే లేదని ఖరాఖండిగా చెప్పడంతో దిక్కుతోచక ఇదెక్కడి న్యాయం అంటూ శాపనార్థాలు పెడుతున్నారు మద్యం ప్రియులు. కూలి పనిచేసుకునే కొందరి వద్ద ఫోన్‌లే ఉండవు. అలాంటిది ఫోన్‌పే ఉంటేనే మద్యం ఇస్తామనడం సమంజసంగా లేదంటూ గొడవ పడిన సందర్భాలూ ఉన్నాయి. మద్యానికి బానిసైన వారు ఎలాగైనా మద్యం సేవించాలన్న ఉద్దేశంతో ఫోన్‌పే ఉన్న వారి వద్దకు వెళ్లి ప్రాధేయ పడుతూ అయ్యా.. మీరు ఫోన్‌పే చేస్తే మద్యం ఇస్తారు, మీకు డబ్బు చేతికి ఇస్తాం అనడంతో వారు మీకు ఎలా మేం కనిపిస్తున్నాం. మద్యంషాపులకు వచ్చి ఫోన్‌పే చేయాలా, ఎవరైనా చూస్తే మమ్మల్ని కూడా మందుబాబులు అనుకోరా అంటున్నారు. దీంతో ఎటూ పాలుపోని మద్యం ప్రియులు తెలిసిన వారి వద్దకు వెళ్లి ప్రాధేయపడి మద్యం దుకాణాల వద్దకు వారిని పిలిపించుకుని ఫోన్‌పే చేయించుకుని మద్యం కొనుగోలు చేస్తున్నారు. ఎక్కువ మంది శ్రామికులు ఎవరైనా ఫోన్‌పే ఉన్నవారు మద్యం షాపుల వద్దకు వస్తారేమోనని కాపుకాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో వారు తిట్టుకుంటూ వైన్‌షాపుల వద్ద కాపలా కాస్తున్నారు. మరికొందరు ఫోన్‌పే చేస్తాం వందకు ఇంత కమీషన్ ఇస్తావా అంటున్నారని పలువురు మద్యం ప్రియులు వాపోతున్నారు. ఈ విషయమై వైన్‌షాపు నిర్వాహకులను వివరణ కోరగా, డిజిటలైజే షన్ చేశారని, ఫోన్‌పే చేస్తేనే మందు ఇస్తామని నోటీసుబోర్డు ఏర్పాటు చేశారు. కొంత మంది సాధువులు కూడా మద్యానికి అలవాటు పడడంతో ఫోన్‌పే లేక తిట్టుకుంటూ వెళుతున్నారు. దీని వల్ల మద్యం షాపుల వ్యాపారం కూడా 50 శాతానికి తగ్గిందనే చెప్పాలి. ఆర్టీసీ బస్టాండు సమీప ఓ వైన్‌షాపులో రోజూ రూ.2.40 లక్షలు వ్యాపారం జరిగేది. డిజిటలైజేషన్ చేసిన తరువాత సగానికి సగం ఆదాయం తగ్గిపోయిందని అంటున్నారు. మద్యం ప్రియులకు ఈ తిప్పలు ఎన్నాళ్లు ఉంటాయో వేచి చూడాల్సిందే.

వేగంలో నత్తేనయం....

ఆగిపోయిన ఫైర్‌స్టేషన్ నిర్మాణ పనులు

- వెక్కిరిస్తున్న శిలాఫలకం
- వర్షం కురిస్తే సిబ్బందికి ఇబ్బందే
- పట్టించుకోని ప్రభుత్వం


ఆగిపోయిన ఫైర్ స్టేషన్ నిర్మాణ పనులు - నాలుగేళ్లుగా వెక్కిరిస్తున్న శిలాఫలకం

జమ్మలమడుగు, మే4: స్థానిక ముద్దనూరు రోడ్డులో ఫైర్‌స్టేషన్ కార్యాలయం ఉంది. పాత భవనాలు పైకప్పు శ్లాబ్ కడ్డీలు బయటపడి వర్షం కురిస్తే అక్కడున్న సిబ్బందికి తీవ్ర ఇబ్బందికరంగా మారింది. ఫైర్‌స్టేషన్ కార్యాలయంలో అనేక సమస్యలున్నా పరిష్కారం కాలేదని తెలుస్తోంది. 2021 జనవరిలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శిలాఫలకం వేశారు. ఫైర్‌స్టేషన్ పక్కనే కొత్త భవనాలు నిర్మించేందుకు పనులు ప్రారంభించారు. నాలుగున్నరేళ్లగా దాదాపు రూ.70 లక్షలకు నిర్మాణ పనులు చేపట్టే పనులు జరిగినా పిల్లర్స్ మాత్రమే ఏర్పాటు చేశారు. ప్రధాన రోడ్డు పక్కన అక్కడ వచ్చి వెళ్లిపోయేవారికి శిలాఫలకం సమాధిరాయిగా వెక్కిరిస్తోంది. అలాగే భవన నిర్మాణం కోసం పిల్లర్స్ వేసి వదిలేశారు. ఇంతవరకు పని పూర్తి చేయాలనిగానీ, ఏ ఒక్కరికీ పట్టలేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జమ్మలమడుగు క్యాంబెల్ వైద్యశాలలో జన్మించారని, పులివెందుల తర్వాత జమ్మలమడుగుకు సీఎం ప్రత్యేక నిఘా పెట్టి అభివృద్ధి చేస్తారని అప్పట్లో స్థానిక ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి చెప్పినట్లుగా తెలుస్తోంది. ఏది ఏమైనా ప్రస్తుతం నిర్మాణ పనులు ఆగిపోయి ఫైర్‌స్టేషన్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. వచ్చే నెల నుంచి వర్షాలు కురిస్తే సిబ్బందికి ఇబ్బంది తప్పదని పలువురు వాపోతున్నారు.